ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152
షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN

PL.NO.IR/RNP/SV/26/2026
సంపుటి : 03 సంచిక : 239    గురువారం 10 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

# కార్యకర్తల పోరాటం, త్యాగం వల్లే అధికారం

- తెదేపా లీడర్‌షిప్ కాంక్లేవ్ ముగింపు సభలో నారా లోకేశ్
- చంద్రబాబు అక్రమ అరెస్టుకు నేటితో మూడేళ్లు
- 'నిజం గెలిచింది' పేరుతో రాష్ట్రవ్యాప్త కార్యక్రమానికి పిలుపు
- కాంక్లేవ్‌లో మహిళా నేతలతో నారా లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 09)

కార్యకర్తల పోరాటం, త్యాగాల వల్లే అధికారంలోకి వచ్చామని అందరూ గుర్తుంచుకోవాలని తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీ, పర్సనల్, ప్రభుత్వం అనే మూడు 'పీ'లను అందరూ విధిగా పాటించాలని, వ్యక్తిగతంగా ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని సూచించారు. 'కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించాల్సిన బాధ్యత మనపై ఉంది. మన సైన్యం సరిగా ఉంటేనే యుద్ధంలో గెలుస్తాం. పార్టీకి దూరంగా ఉన్నవారిని గుర్తించి దగ్గరికి తీసుకోవాలి. ఎన్నికల్లో ప్రభావితం చేయగలిగిన వారిని గుర్తించాలి. కార్యకర్తలకు చేయగలిగే పనులు చేయాలి. నియోజకవర్గంలో ఏ చిన్న సమస్య అయినా సీరియస్‌గా తీసుకోవాలి' అని సూచించారు. ▶2లో

## తెలుగు రాష్ట్రాల్లో రైల్వే లైన్లకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 09)

ఇంటర్నెట్‌డెస్క్: దేశవ్యాప్తంగా పలు రైల్వే కారిడార్లలో నాలుగు లైన్ల నిర్మాణం చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం 8 మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. దక్షిణాదిలో 5, ఉత్తరాదిలో 3 ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక పరిధిలో ఐదు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. ఈ మేరకు క్యాబినెట్ నిర్ణయాలు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

ఈ నాలుగు రాష్ట్రాల్లోని 17 జిల్లాల పరిధిలో నాలుగు లైన్ల రైల్వే నెట్‌వర్క్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.10,021కోట్లుగా కేంద్రం పేర్కొంది. 2029-30 నాటికి వీటిని పూర్తి చేయాలని ప్రణాళిక వేసింది. ఈ మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులతో దక్షిణాదిలో 2,121 గ్రామాలకు రైలు మార్గం అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది.

## బొత్స క్యాంప్ లో చక్రం తిప్పేది ఎవరు ?



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 09)

విజయనగరం జిల్లా వైసీపీ రాజకీయాల్లో భారీ షాక్ లాంటి పరిణామం వైసీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు అలియాస్ చిన్న శ్రీను పార్టీని వీడడం అని అంటున్నారు. ఉత్తరాంధ్రాతో పాటు ఉభయ గోదావరి జిల్లాల దాకా తన హవా చలాయిస్తూ వస్తున్న బొత్సకు సొంత జిల్లాలో సొంత వారి నుంచే ఈ విధంగా ఎదురు దెబ్బ తగులుతుందని ఎవరూ అనుకోలేదు. అయితే రాజకీయాల్లో ఏమైనా జరుగుతుందన్నది తెలిసిన విషయమే. బొత్సకు అసలైన వారసుడిగా చిన్న శ్రీను జిల్లా రాజకీయల్లో ఎదిగారు. బొత్స సైతం ఆయన్ని గట్టిగానే ప్రోత్సహించారు. అయితే గత కొంతకాలంగా మామా అల్లుళ్ళ మధ్య విభేదాలు పొడసూపాయి. దానికి కారణం బొత్స తన సొంత వారసులను రాజకీయంగా ప్రమోట్ చేయాలనుకోవడమే.

**అండగా దండగా :** ఇక జిల్లా రాజకీయాల్లో బొత్సకు అండగా దండగా చిన్న శ్రీను చాలా ఏళ్ళుగా వ్యవహరిస్తూ వస్తున్నారు. ఆయన జిల్లాలో ఒక బిగ్ ఫిగర్ గా ఎదిగారు. జిల్లా రాజకీయాలను పూర్తిగా ఔపోసన పట్టేశారు. అణువణువూ ఆయనకు తెలుసు. అంతే కాదు బొత్స మార్క్ రాజకీయ వ్యూహాలు మళ్ళీ చిన్న శ్రీను వద్దనే కనిపిస్తాయని చెప్పుకుంటారు. అంతలా రాజకీయ చతురత ఆయన సొంతం. చిన్న శ్రీను పలుకుబడిని పెంచుకుంటూ అటు పార్టీకి ఇటు బొత్సకు అతి పెద్ద ఆధారంగా నిలిచారు. అలాంటి చిన్న శ్రీను పార్టీని వీడడం వైసీపీకి తీరని లోటు అయితే అదే సమయంలో బొత్సకు అయితే కుడి భుజం తెగినట్లే అని అంటున్నారు. ▶2లో

# వచ్చే మార్చి నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 09)

వచ్చే మార్చి నాటికి రాష్ట్రంలో భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పరిధి మాచవరంలో 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. గతంలో రెవెన్యూశాఖలో డబ్బులు ఇవ్వకపోతే పని జరగదు అనే అపవాదు ఉంది. ఆ అపవాదును మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. అన్ని సమస్యలు పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. కూటమి ప్రభుత్వం వచ్చాక.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. గత ప్రభుత్వంలో నేరాలు ఘోరాలు చేశారు. భూములకు భద్రత ఇవ్వడమే కూటమి ప్రభుత్వం అజెండా. పటిష్టంగా రీసర్వే చేసి.. అత్యుత్తమ టెక్నాలజీతో పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఇచ్చే పట్టాదారు పాస్‌పుస్తకాలు ఎవరూ మార్చలేరు. ఇప్పటివరకు 36 లక్షల మందికి పాస్ బుక్‌లు ఇచ్చాం... వచ్చే మార్చి లోపు 56 లక్షల మందికి అందజేస్తాం. పాలన అంటే సచివాలయంలో ఉండటం కాదు. ప్రజల వద్దకు వచ్చి కష్టసుఖాలు తెలుసుకొని పాలసీలు తెచ్చి న్యాయం చేయాలి. ఓటు వేసి గెలిపించిన ప్రజలతో మాట్లాడేందుకే నా పర్యటనలు. పేదల సేవలో పునీతమయ్యేందుకు సూపర్ సిక్స్ సహా సంక్షేమ పథకాలు. ప్రజలంతా గౌరవప్రదంగా జీవించే వరకూ ప్రభుత్వం అండగా ఉంటుంది.



## వరస గెలుపుల మంత్రం చెప్పిన గంటా !



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 09)

వరసగా ఎన్నికల్లో గెలవడం అన్నది ఒక కళ. అందులోనూ ఓటమి చెందకుండా గెలుపు బాటలో పయనించడం అంటే అది పెద్ద విద్య. ఈ విషయంలో విశాఖ జిల్లాకు చెందిన టీడీపీ సీనియర్ నేత మాజీ మంత్రి సిద్ధ హస్తులు. ఒక విధంగా చెప్పాలీ అంటే మాస్టర్ డిగ్రీ చేశారు. ఆయన రాజకీయ జీవితం దాదాపుగా మూడు దశాబ్దాలు. అయితే ఒక్క ఎన్నికల్లోనూ గంటా ఓటమి పాలు కాలేదు, అంతే కాదు ఆయన ఎక్కడ పోటీ చేసినా విజయం ఖాయం చేసుకున్నారు. అలా ఒకసారి ఎంపీ అయిదు సార్లు ఎమ్మెల్యే పోటీ చేసి గెలిచారు. నిజానికి రాజకీయాల్లో ▶2లో

## కిలో ఉల్లి రూ. 32కే అందిస్తాం

### పౌరసరఫరాలశాఖ మంత్రి మనోహర్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 09)

ఉల్లి ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని 115 రైతు బజార్లు, మొబైల్ కౌంటర్ల ద్వారా కేజీ ఉల్లిపాయలను రూ.32కే రాయితీ ధరకు ప్రజలకు అందిస్తామని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. రెండు రోజుల దిల్లీ పర్యటన వివరాలను మంగళవారం ఏపీ భవన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన వెల్లడించారు. 'ఎల్‌నినో కారణంగా బహిరంగ మార్కెట్లో విపరీతంగా ధరలు పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది. ▶2లో

## విభీషణులు ఎవరు...వైసీపీ సీరియస్ ఫోకస్ !

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 09)

వైసీపీ 2024 ఎన్నికల్లో ఓటమి పాలు కాగానే చాలా మంది పెద్ద నాయకులు పార్టీని వీడారు. వారిలో పునాదుల నుంచి ఉన్న వారు కూడా గేటు దాటేశారు. అలా అప్పట్లో కొన్ని నెలల పాటు ఈ విధంగా సాగింది. బలమైన నాయకులు మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు సీనియర్ నేతలు ఇలా ఎంతో మంది వైసీపీకి రాం రాం అనేశారు. ఇక ఆ తరువాత ఈ వలసల పర్వం ఆగింది. దాంతో వైసీపీ కూడా తేరుకుంది. ఇక మీదట వైసీపీ నుంచి పోయేవారు ఎవరూ ఉండరు, అంతా వచ్చేవారే ▶2లో



# బాబు రూట్లో విజయ్...

## తమిళనాడులో అన్నీ కొత్తగానే !

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 09)

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నాలుగు నెలల పాలన పూర్తి చేసుకున్నారు. అయితే ఆయన అభివృద్ధి పాలన సంక్షేమం వంటి వాటి విషయంలో తన మార్క్ ని చూపిస్తున్నారు. గతంతో పోలిస్తే రాజకీయ ప్రత్యర్థుల మీద విమర్శలను కూడా గట్టిగానే ఎక్కు పెడుతున్నారు. తన ప్రభుత్వం స్థిరత్వం మీద నమ్మకం పెంచుకోవడంతో పాటు జాతీయ స్థాయిలోనూ టీవీకే పార్టీ ప్రభావాన్ని చూపించాలని చూస్తున్నా రు. ఇక ఆయన ఇపుడు మరో కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడుని ఇప్పటిదాకా ఏలిన ఏ ముఖ్యమంత్రికీ కలుగని ఆలోచన ఆయన చేస్తున్నారు. దాంతో విజయ్ హయాంలో తమిళనాడుకు కొత్త అసెంబ్లీ కొత్త సచివాలయం అద్భుతమైన తీరులో రూపుదిద్దుకోబోతున్నాయి.



**మెరీనా బీచ్ ప్రాంతంలో :**

తమిళనాడు మెరీనా బీచ్ సమీపంలో పట్టినంబాక్కంలో పాతిక ఎకరాల స్థలంలో కొత్తగా సచివాలయం అసెంబ్లీ భవనాన్ని నిర్మించాలని విజయ్ ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని సంబంధించిన కసరత్తు కూడా మొదలైంది అని అంటున్నారు. ప్రస్తుతం చూస్తే తమిళనాడులోని అసెంబ్లీ సెక్రేటేరియట్ రెండూ కూడా బ్రిటిష్ వారి హయాంలో నిర్మించిన చారిత్రాత్మక సెయింట్ జార్జి కోటలో నడుస్తున్నాయి. అయితే ఈ ప్రాంతంలో గతంతో పోలిస్తే తీవ్రమైన రద్దీ నెలకొంది. అలాగే వాహనాల రాకపోకలు అధికం అవుతున్నాయి. ప్రజలతో హెవీ ట్రాఫిక్ ఉంది. దాంతో పార్కింగ్ కి సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతోనే కొత్త అసెంబ్లీ కొత్త సెక్రటేరియట్ ని నిర్మించాలని విజయ్ ప్రభుత్వం నిర్ణయించింది అని అంటున్నారు. ▶2లో

## భీమిలీ వైసీపీకి ఇదేమి శాపం ?




(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 09)

విశాఖ జిల్లా భీమిలీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అన్నది తెలిసిందే. టీడీపీ ఆవిర్భవించిన తర్వాత ఇప్పటిదాకా మొత్తం పది సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే ఏడు సార్లు టీడీపీ భీమిలీలో గెలిచింది. కాంగ్రెస్ ప్రజారాజ్యం, వైసీపీ ఒక్కోసారి గెలిచాయి. ఇక భీమిలీలో 2019లో వైసీపీ గెలిచినా రాజకీయంగా పట్టు సాధించలేకపోయింది. మూడు వర్గాలు ఆరు గ్రూపులు అన్నట్లుగా సీన్ తయారు అయింది. మరో వైపు చూస్తే భీమిలీ వైసీపీ నాయకత్వ బాధ్యతలు ఎవరికి అప్పగించినా కూడా వారు తప్పుకుంటున్నారు. దాంతో విశాఖ జిల్లాలో రాజకీయంగా ఎంతో కీలకమైన ▶2లో

# వచ్చే మార్చి నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తాం

పీ4 పథకం తెచ్చి పేదలను ఆదుకునే కార్యక్రమం చేపట్టాం. పిల్లలే సంపద.. పిల్లలు లేకపోతే యంత్రాలకు సేవ చేయాల్సి వస్తుంది.

విలువలతో కూడిన రాజకీయం చేయాలనే ఆలోచనతో ఫ్యామిలీ బిజినెస్ ఏర్పాటు చేశా. మూడేళ్ల క్రితం ఇదే రోజు నంద్యాలలో మీటింగ్ నుంచి వస్తుంటే అరెస్ట్ చేశారు. ఏ కేసులో అరెస్టు చేస్తున్నారని అడిగితే చెప్పలేదు. 53 రోజులు రాజమహేంద్రవరం జైలులో ఉన్నాను. నేను జైలులో ఉన్నప్పుడు పవన్ కల్యాణ్ వస్తే ఇబ్బంది పెట్టారు. ఇబ్బందులను ఎదుర్కొని నన్ను కలిశారు. కోనసీమ అంటే బాలయోగి గుర్తుకు వస్తారు. ప్రజల జీవితాలు బాగుపడాలనే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. నాలుగో శనివారం వస్తే పేదల ఆరోగ్యం గుర్తుకు వస్తుంది. గత ప్రభుత్వం ప్రజల జీవన విధానాన్ని అస్తవ్యస్థం చేసింది" అని సీఎం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు వాసంశెట్టి సుభాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు సీఎం చేతులమీదుగా పట్టాదారు పాస్ బుక్‌లు అందజేశారు.

# బాబు రూట్లో విజయ్...

## తమిళనాడులో అన్నీ కొత్తగానే !

**అద్భుతమైన విధంగా :** ఇక పట్టినంబాక్కంలో పాతిక ఎకరాల స్థలంలో అద్భుతమైన విధంగా సరికొత్త డిజైన్లతో శాసన సభ సచివాలయం నిర్మించడానికి విజయ్ ప్రభుత్వం ఉత్సాహం చూపిస్తోంది. ఇందుకోసం 1200 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. ఇక ప్రధాన భవనాన్ని 20 లక్షల చదరపు అడుగుల వైశాల్యంతో పదిహేను అంతస్తుల ఎత్తులో అత్యాధునికంగా నిర్మించ తలపెడుతున్నారు. అనేక ప్రాంతాలలో ఖాళీ భూములను విజయ్ ప్రభుత్వం పరిశీలించి ఎట్టకేలకు పట్టినంబాక్కంలో పాతిక ఎకరాల స్థలం ఎంచుకుంది. ఈ భూమి తమిళనాడు హౌసింగ్ బోర్డు పరిధిలో ఉంది. ఇక్కడ చూస్తే చదరపు అడుగు మార్కెట్ విలువ 22 వేలుగా ఉంది. మొత్తం భూమి విలువ దాదాపుగా రెండు వేల కోట్లుగా చెబుతున్నారు.

**ప్రభుత్వానికి ఇచ్చిన బోర్డు :** రాష్ట్ర ప్రభుత్వం కొత్త అసెంబ్లీ సచివాలయం నిర్మిస్తామని భావిస్తున్న నేపథ్యంలో విలువైన ఈ భూమిని తమిళనాడు హౌసింగ్ బోర్డు ఇచ్చేసింది. ప్రజా ప్రయోజనాల కోసం దీనిని ఇస్తున్నామని పేర్కొంది. ఇక ఈ పాతిక ఎకరాల భూమిలో భవనాలు అందంగా విశాలంగా ఆధునికంగా నిర్మించడమే కాకుండా మిగిలిన భూమిని రోడ్ల వినియోగానికి వాడతారు. దానికి చెన్నై కార్పోరేషన్ రెవిన్యూ శాఖ సైతం ఆమోదం ముద్ర వేయడంతో ఇక లాంచనాలు అన్నీ పూర్తి అయినట్లే అంటున్నారు. ప్రస్తుతం పట్టినంబాక్కంలో పాతిక ఎకరాల స్థలంలో పాత శిధిలమైన క్వార్టర్లు ఉన్నాయి. వాటిని కూల్చి వేసి మరీ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించేందుకు హౌసింగ్ బోర్డు రెడీ అవుతోంది.

**బాబు మాదిరిగానే :** ఇక ఏపీలో అత్యాధునికంగా అసెంబ్లీ సచివాలయం నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పూనుకున్నారు. ఈ విషయంలో ఆయన అనేక రకాలైన డిజైన్లను పరిశీలించి బ్రహ్మాండమైన నిర్మాణాలను చేపడుతున్నారు. ఇపుడు విజయ్ సైతం బాబు బాటలోనే సరికొత్త సచివాలయం అసెంబ్లీలను తన హయాంలో నిర్మించడం ద్వారా శాశ్వత కీర్తిని పొందాలని చూస్తున్నారు. అంతే కాదు భవిష్యత్తులో ఎక్కువ మంది ఎమ్మెల్యేలు కూడా రానున్నందువల్ల మరింత విశాలంగా నిర్మించాలని చూస్తున్నారు.

# కార్యకర్తల పోరాటం, త్యాగం వల్లే అధికారం

మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన లీడర్‌షిప్ కాంక్లేవ్ ముగింపు సభలో ఆయన మాట్లాడారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

ఇది తెలుగుదేశం పార్టీ 3.0 వెర్షన్. పార్టీ ఒక్కసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ తు.చ. తప్పకుండా పాటించాలి. నేను ఏనాడూ లక్ష్మణరేఖ దాటలేదు. అహంకారం వద్దు, సింప్లిసిటీ పాటించాలి. డీఎస్సీలో మనం ఏ తప్పూ చేయలేదు. జగన్ ఏనాడు బాబాయి హత్య, ఏపీపీఎస్సీ, దస్తగిరి, లిక్కర్ స్కామ్ గురించి మాట్లాడలేదు. ఇప్పుడు డీఎస్సీ గురించి మాట్లాడుతున్నారు. మనం 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. వైకాపా హయాంలో ఇచ్చింది సున్నా. ఐదేళ్లలో మనం 30 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. కాకినాడలో పోలీస్ రిక్రూట్‌మెంట్ గురించి ఆందోళన జరిగింది. వైకాపా హయాంలో ఇచ్చింది సున్నా. మనం 6 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశాం. ఈ ఐదేళ్లలో 10 వేల పోస్టులు భర్తీ చేస్తాం.

**మూడు నెలలకొకసారి కాంక్లేవ్**

నాయకులకు శిక్షణ ఇచ్చేందుకే ఈ కాంక్లేవ్ పెట్టాం. ఇకపై మూడు నెలలకోసారి కాంక్లేవ్ నిర్వహిస్తాం. రాష్ట్రస్థాయిలో మిమ్మల్ని నాయకులుగా గుర్తించే ఈ సమావేశానికి ఆహ్వానించాం. ఎన్నికల్లో తిరిగి గెలవాలంటే మన బలహీనతల్ని గుర్తించి అధిగమించాలి.

**ప్రధాని మోదీ నుంచి నేర్చుకున్నా**

'నాయకులుగా మనం ముందు వినగలగాలి. దీనిని నేను ప్రధాని మోదీ నుంచి నేర్చుకున్నా. ఒక ప్రధానిగా ఉండి ఆయన నా నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటారు. మనం కూడా ఫీడ్ బ్యాక్ తీసుకుని మనల్ని మనం మార్చుకోవాలి. ప్రజలు సింప్లిసిటీ కోరుకుంటున్నారు. గ్రామాలకు వెళ్లినప్పుడు అందరినీ కలవాలి. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి బుధవారానికి మూడేళ్లు. అర్ధరాత్రి అరెస్ట్ చేసి రోడ్డు మార్గంలో కోర్టుకు తీసుకెళ్లారు. 53 రోజులపాటు జైల్లో బంధించారు. చంద్రబాబుకు కోర్టు, ఈడీ క్లీన్ చిట్ ఇచ్చాయి. 'నిజం గెలిచింది' పేరుతో బుధవారం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యాలయాలు, ఇళ్లు, బూత్ స్థాయిలో 53 దీపాలు వెలిగిద్దాం. బ్లాక్ డేగా పాటిద్దాం.

## మొదటిపేజీ తరువాయి

# బొత్స క్యాంప్ లో చక్రం తిప్పేది ఎవరు ?

**ఆ స్థాయిలో రాణించగలరా :** ఇక బొత్స తన కుమారుడు సందీప్ ని కుమార్తె అనూషని రాజకీయంగా ముందుకు తేవాలని అనుకుంటున్నారు. ఈ ఇద్దరూ రాజకీయంగా ఇంకా తొలి అడుగులు వేస్తున్నారు. ఇక కుమారుడి సందీప్ కి పూర్తి స్థాయిలో రాజకీయాల పట్ల ఆసక్తి ఉందా లేదా అన్నది కూడా తెలియదని అంటున్నారు. ఆయన కంటే కూడా కుమార్తె అనూష ఎక్కువగా జిల్లా రాజకీయాల్లో పాల్గొంటున్నారు. అయితే బొత్స రాజకీయాలను కుమార్తె ఎంతవరకూ ఒంటబట్టించుకున్నారు అన్నది చూడాల్సి ఉంది. పార్టీలో అందరితో కలిసిపోవడమే కాదు బొత్స మాదిరిగా జిల్లాను శాసించే స్థాయికి చేరుకోవాలంటే ఇంకా చాలా శ్రమించాల్సి ఉంటుందని అంటున్నారు.

**దూకుడు చేయగలరా :** ఇక చూస్తే బొత్స అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారని అంటున్నారు. ఆయన వయోభారంతో కూడా ఉన్నారు. దాంతో వచ్చే ఎన్నికల నాటికి తన వారసులు అందుకోవాలని జిల్లాలో తన మాదిరిగా రాణించాలని ఆలోచిస్తున్నారు. కానీ జిల్లా రాజకీయాల్లో దూకుడు చేయాలంటే ఇపుడున్న పరిస్థితుల్లో కష్టమైన వ్యవహారమే అని అంటున్నారు. టీడీపీ కూడా బీసీలకు పెద్ద పీట వేస్తోంది. అలాగే జనసేన కూడా బలమైన సామాజిక వర్గం మీద ఫోకస్ పెట్టింది. ఇపుడు సొంత మేనల్లుడు చిన్న శ్రీను ఎదురు నిలిచి రాజకీయం చేస్తే బొత్స క్యాంప్ నుంచి ధీటుగా ఎదుర్కొనేవారు ఎవరు అన్న చర్చ సాగుతోంది. అంతే కాదు బొత్స క్యాంప్ నుంచి చక్రం తిప్పేది ఎవరు అన్నది కూడా పెద్ద ప్రశ్నగా ఉంది. చిన్న శ్రీను మాదిరిగా ఇప్పటికిపుడు బలమైన నాయకత్వాన్ని తయారు చేసుకోవాలంటే కుదిరే వ్యవహారం కాదు. అయితే ఇదే తగిన తరుణం కాబట్టి కుమార్తె కుమారుడు రంగంలోకి దిగి వెన్ను దన్నుగా నిలిస్తే బొత్స శిబిరానికి ఎంతో కొంత స్వాంతన చేకూరుతుందని అంటున్నారు. లేకపోతే బొత్స నాయకత్వం కానీ రాజకీయ వారసత్వం కానీ చిన్న శ్రీను పరం అయినా ఆశ్చర్యం లేదని అంటున్నారు.

# కిలో ఉల్లి రూ. 32కే అందిస్తాం

కేంద్ర పౌరసరఫరాలశాఖ, ఎన్‌సీసీఎఫ్ అధికారులతో సమావేశమై రాష్ట్రానికి రాయితీ ధరల్లో ఉల్లి, కందిపప్పు, పామాయిల్, అందించాలని కోరాం. వారు సానుకూలంగా స్పందించారు. 1.20 లక్షల టన్నుల కందులు, 86,400 కిలోలీటర్ల పామాయిల్‌ను రాష్ట్రానికి కేటాయించడానికి కేంద్రం అంగీకరించింది. వీటిని మార్కెట్ ధరతో పోల్చితే 25 నుంచి 30 శాతం తక్కువ ధరకు ప్రజలకు అందిస్తాం. ప్రతి కార్డుదారుకు కిలో కందిపప్పును అందజేస్తాం' అని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

**మీమార్టుల ద్వారా తక్కువ ధరకే**

'వినియోగదారులకు తక్కువ ధరలకే సరకులను అందించేందుకు ఏర్పాటు చేస్తున్న 1,000 మీమార్టులను ఎన్‌సీసీఎఫ్‌తో అనుసంధానం చేస్తున్నాం. మార్కెట్‌లో అందరి కంటే తక్కువ ధరలతో దాదాపు 64 సరకులను మీమార్టుల్లో అందుబాటులోకి తెస్తాం. అక్టోబర్ 1 కల్లా సీఎం చంద్రబాబు వీటిని ప్రారంభిస్తారు. గ్రామీణ ప్రజలకు తక్కువ ధరకు నాణ్యమైన సరకులను అందించడమే మీమార్టుల ప్రధాన లక్ష్యం' అని మంత్రి తెలిపారు.

# విభీషణులు ఎవరు...వైసీపీ సీరియస్ ఫోకస్ !

అని కూడా అంచనా వేసుకుంటున్న వేళ ఉత్తరాంధ్రాలో బలమైన నాయకుడే వైసీపీకి భారీ షాక్ ఇచ్చేశారు. అనూహ్యంగా చిన్న శ్రీను వైసీపీకి రాజీనామా చేసి అధినాయకత్వానికి గుక్క తిప్పుకోనీయకుండా చేశారు.

**ఆపరేషన్ ఆకర్ష్ :** ఇక ఆపరేషన్ ఆకర్ష్ మరో విడత ఏపీలో మొదలైంది అని అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని కోలుకోలేని దెబ్బ తీయడానికి కూటమి మరీ ముఖ్యంగా టీడీపీ చూస్తోంది. దాంతో వైసీపీలో ముఖ్య నేతలు ప్రజలలో పట్టు కలిగిన నేతల మీద దృష్టి సారించింది అని అంటున్నారు. దాంతో అనేక జిల్లాలలో వైసీపీ నేతల మీద ఆపరేషన్ ఆకర్ష్ మంత్రం పనిచేస్తోంది అని అంటున్నారు. కూటమి అధికారంలో ఉండడం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎటూ అధికార పక్షానికే మొగ్గు ఉండడం వంటి పరిణామాల పాటు తమకు కనుక మంచి అవకాశం లభిస్తే తప్పకుండా పార్టీ మారేందుకు అనేక మంది ఉమ్మడి పదమూడు జిల్లాలలో ఉన్నారని అంటున్నారు. టీడీపీ కూడా బలమైన నేతలను సామాజిక వర్గ సమీకరణలను ఆధారంగా చేసుకుని ఎంపిక చేసి మరీ తీసుకుంటోంది అని తెలుస్తోంది.

**ఇంకా వస్తారన్న చిన్న శ్రీను :** ఇదిలా ఉంటే వైసీపీ నుంచి ఇంకా అనేక మంది నేతలు టీడీపీలో చేరుతారు అని చిన్న శ్రీను హింట్ ఇచ్చారు. టీడీపీలో చేరిన తరువాత మీడియాతో మాట్లాడిన ఆయన వైసీపీ నుంచి పెద్ద ఎత్తున వలసలు ఉంటాయని అన్నారు. ఉత్తరాంధ్రా జిల్లాల అభివృద్ధి టీడీపీ హయాంలో శరవేగంగా జరుగుతోంది అని అన్నారు. దానికి ఆకర్షితుడు అయి పార్టీ మారాను అన్నారు. తనలాగానే ఆలోచించేవారు వైసీపీలో ఇంకా ఉన్నారని అంటున్నారు. దాంతో ఈ వ్యాఖ్యలతో వైసీపీ అలెర్ట్ అయింది. విజయనగరం జిల్లా నుంచి టీడీపీలో చేరే నేతలు ఎవరు అని ఆరా తీసే పనిలో పడింది అంటున్నారు.

**బల నిరూపణతోనే :** విజయనగరం జిల్లాలో తన పట్టుని నిరూపించే క్రమంలో చిన్న శ్రీను ఇపుడు వైసీపీలో ఉన్న అనేక మంది నేతలను టీడీపీ బాట పట్టిస్తారు అని అంటున్నారు. ఇక చిన్న శ్రీను టీడీపీలో చేరడం కూడా ఆషామాషీగా జరగలేదు, విజయనగరం జిల్లాకు చెందిన ముఖ్య నేతలు మంత్రులు అంతా హాజరయ్యారు. చంద్రబాబు కూడా ఆయనకు ఇచ్చిన ప్రాధాన్యత బట్టి చూస్తే వైసీపీ నుంచి మరింత మందిని టీడీపీలోకి తెచ్చే బాధ్యత ఆయన మీదనే పెట్టినట్లు అయింది అని అంటున్నారు. జిల్లాకు వెళ్ళిన తరువాత మరిన్ని విషయాలు చెబుతాను అని చిన్న శ్రీను అన్నారు. దాంతో వైసీపీలో ఇంకా ఎంత మంది విభీషణులు ఉన్నారో అని వైసీపీ కలవరపడుతోంది. కేవలం విజయనగరం జిల్లా మాత్రమే కాదు ఉత్తరాంధ్రాలో మిగిలిన జిల్లాలతో పాటు ఏపీలో ఇతర జిల్లాలలోని వైసీపీలో బలమైన నేతలు కూటమిలో చేరుతారు అని అంటున్నారు. మరి వారిని ఆపేందుకు వైసీపీ ఏ రకమైన ప్రయత్నం చేస్తుంది అన్నదే చూడాల్సి ఉంది.

# వరస గెలుపుల మంత్రం చెప్పిన గంటా !

ఎంతో మందికి ఓటమి పలుకరించింది. ఓటమి తెలియని వారు ఎవరూ లేరు. కానీ గంటా లాంటి అతి కొద్ది మందికి మాత్రమే ఇది సాధ్యమైంది అంటే ఎలా అన్న చర్చ కూడా రాజకీయ వర్గాలలో ఉంది. అయితే తన గెలుపు మంత్రం ఏంటో గంటావే స్వయంగా చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇంతకీ ఆయన ఎక్కడ చెప్పారు అంటే తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు కీలక నేతలతో నిర్వహించిన రెండు రోజుల కాంక్లేవ్ లో గంటా మాట్లాడుతూ చెప్పిన విషయం అన్న మాట.

**గెలుపు వ్యూహమంటే :**

తన వద్దకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి వచ్చి వరసగా మీరు గెలుస్తున్నారు కదా ఎలా సాధ్యం అని ప్రశ్నించారు అని గంటా చెప్పారు. అయితే గెలుపునకు ఫార్ములాలు అంటూ వేరే ఉండవని ఆయన చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేసినా 2004 ఎన్నికల్లో టీడీపీ ఉమ్మడి ఏపీలో ఓటమి పాలు అయింది అని గుర్తు చేశారు. అలాగే 2014 నుంచి 2019 మధ్యలో బెస్ట్ గవర్నమెంట్ ఇచ్చినా కూడా టీడీపీ ఓటమి తప్పలేదని చెప్పారు. ఇక డబ్బులు ఖర్చు పెడితే గెలుస్తారు అనుకుంటే తాజాగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దగా ఖర్చు చేయని టీవీకే పార్టీ గెలిచింది కదా అని విశ్లేషించారు. ఎన్ని కార్యక్రమాలు చేసినా విజయానికి ఇదే దగ్గర దారి అని చెప్పలేమని గంటా స్పష్టం చేశారు.

**మమేకం కావాల్సిందే :**

అయితే పార్టీ అన్నాక అందరూ కలసి పనిచేయాలని ఇగోలకు పోకుండా ఉండాలని ఆయన సూచించారు. కార్యకర్తలతో నిరంతరం మమేకం అవాల్సి ఉంటుందని గంటా సూచనలు ఇచ్చారు. అంతే కాదు ప్రజా సమస్యల మీద ఎప్పటికప్పుడు స్థానికంగా స్పందించాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వం చేసే మంచి పనులను చెప్పుకుంటూ ప్రజలకు అన్నీ తెలియచేస్తూ ఉండాలని కూడా ఆయన పేర్కొన్నారు. పార్టీలో అంతా ఒక కుటుంబం అన్న భావనతో సాగాలని కూడా ఆయన చెప్పారు.

**ఎలక్షనీరింగ్ ముఖ్యం :**

ఎన్నికల్లో అన్నిటికంటే ఎలక్షనీరింగ్ చాలా ముఖ్యమని గంటా అసలు సీక్రెట్ చెప్పారు. ఎన్ని చేసినా ఎన్నికల వేళ మన ఓట్లు మనం వేసుకోకపోతే ఇబ్బంది కదా. అందుకే ఎలక్షనీరింగ్ చాలా ఇంపార్టెంట్ అని గంటా చెప్పుకొచ్చారు. అంటే గెలుపునకు ఎలక్షనీరింగ్ చాలా అవసరం అన్న మాట. ప్రజల వద్ద తాము ఉన్నామని వారితోనే ఎప్పుడూ మమేకం అవుతున్నామని ఎవరైనా అనుకుని పోలింగ్ రోజున ఎలక్షనీరింగ్ విషయంలో అంతగా ఫోకస్ పెట్టకపోతే ఓడిపోయిన దాఖలాలు అనేకం ఉన్నాయి. ఇదే విషయం గంటా చెప్పుకొచ్చారు అన్న మాట. అంటే గంటా లాంటి వారి వరస గెలుపుల వెనక ఎలక్షనీరింగ్ చాలా ముఖ్య పాత్ర పోషిస్తోంది అని అర్ధం అవుతోంది కదా. ఇదిలా ఉంటే గంటా స్పీచ్ ని టీడీపీ కాంక్లేవ్ లో అంతా శ్రద్ధగా విన్నారు, చంద్రబాబు కూడా చాలా ఆసక్తిగా వినడం జరిగింది అని అంటున్నారు.

# భీమిలీ వైసీపీకి ఇదేమి శాపం ?

ఈ నియోజకవర్గంలో వైసీపీ ఇపుడు అయోమయంలో పడిపోయినట్లు అవుతోంది.

**చిన్న శ్రీను తప్పుకున్నాక :** భీమిలీ వైసీపీ ఇంచార్జిగా చిన్న శ్రీనుకి బాధ్యతలను 2024 డిసెంబర్ లో అధినాయకత్వం అప్పగించింది. దాదాపుగా రెండేళ్ల పాటు ఆయన పార్టీ బాధ్యతలను చూస్తూ వచ్చారు. అంగబలం అర్ధ బలం ఉండడంతో పాటు బలమైన సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఆయన భీమిలీలో వైసీపీని పటిష్టం చేసేందుకు ఎంతో కొంత కృషి చేశారు. ఆయనే 2029 ఎన్నికల్లో భీమిలీ నుంచి ఎమ్మెల్యేగా వైసీపీ తరఫున చేస్తారు అని కూడా అంతా అనుకున్నారు. కానీ స్థానిక ఎన్నికల్లో ఆయన సడెన్ గా ఫ్యాన్ నీడ నుంచి బయటకు వచ్చి సైకిలెక్కేశారు. దాంతో లోకల్ ఫైట్ దూసుకొస్తున్న వేళ వైసీపీ ఇక్కడ నాయకత్వ లేమితో సతమతమవుతోంది.

**అంతా దూరంగానే :** వైసీపీ గడచిన మూడు ఎన్నికల్లో ఇద్దరికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చింది. అందులో 2014లో వైసీపీ నుంచి పోటీ చేసిన కర్రి రాము అయితే అప్పట్లో ఓడిపోగానే వైసీపీకి రాజీనామా చేసి దూరంగా జరిగారు. 2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరిన అవంతి శ్రీనివాస్ గెలిచి మంత్రి అయ్యారు. 2024 ఎన్నికల్లో కూడా ఆయనే పోటీ చేశారు. తీరా ఓటమి చెందగానే పార్టీకి రాజీనామా చేశారు. ఆయన ప్లేస్ లో చిన్న శ్రీనుని ఎంపిక చేస్తే సరిగ్గా స్థానిక ఎన్నికల వేళ ఆయన కాడె వదిలేసి వెళ్ళిపోయారు.

**ఏకపక్షంగానేనా :** వైసీపీ అయితే ఏకగ్రీవాలు వద్దే వద్దు అంటోంది. కానీ భీమిలీ లాంటి చోట ఏకంగా ఇంచార్జి నాయకుడే లేడు అని అంటున్నారు. ఒకవేళ ఇప్పటికిపుడు ఎవరిని తెచ్చి పెట్టినా కూడా ఎన్నికల వేళ ఏమి సాధించగలరు అని అంటున్నారు. మరో వైపు మాజీ మంత్రి సిట్టింగ్ ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావు ఉన్నారు. ఆయన అన్ని విధాలుగా రాజకీయంగా పట్టు బిగించి ఉన్నారు. దానికి తోడు భీమిలీలో జనసేన టీడీపీ రెండూ కూడా బలంగా ఉన్నాయి. దాంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఏకపక్షంగానేనా అన్న చర్చ వస్తోంది. అదే కనుక జరిగే వైసీపీకి భీమిలీలో కోలుకోలేని దెబ్బ అవుతుంది అని అంటున్నారు. క్షేత్ర స్థాయి నుంచి కూటమి మరింతగా బలపడితే 2029 ఎన్నికల్లో వారికే అడ్వాంటేజ్ అవుతుందని కూడా అంటున్నారు.

# ఉపాధ్యాయ నియామకాలు చూసి ఓర్వలేకే వైకాపా విష ప్రచారం

**16 వేల మంది ఉపాధ్యాయుల నియామకంతో నిరుద్యోగుల కల సాకారం**

**ఐదేళ్ల పాలనలో మెగా డీఎస్సీ ఎందుకు వేయలేకపోయారో వైకాపా సమాధానం చెప్పాలి**

**ధ్రువపత్రాల క్షుణ్ణ పరిశీలన తర్వాతే అర్హులకు ఉద్యోగాలు**

**ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టెంబర్ 9)**

రాష్ట్రంలో పారదర్శకంగా జరుగుతున్న ఉపాధ్యాయ నియామకాలను చూసి ఓర్వలేక వైకాపా నాయకులు అసత్యాలు, విష ప్రచారాలకు తెరలేపారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసత్యాలు, దుష్ప్రచారాలకు వైకాపా నేతలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారారని మండిపడ్డారు. ఐదేళ్ల వైకాపా పాలనలో నిరుద్యోగ యువత కోసం మెగా డీఎస్సీ ఎందుకు నిర్వహించలేకపోయారో ముందుగా సమాధానం చెప్పాలని నిలదీశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో నిరుద్యోగుల కలలను సాకారం చేస్తూ 16 వేల మంది ఉపాధ్యాయుల నియామక ప్రక్రియను వేగవంతం చేశామని జీవీ తెలిపారు. మెరిట్‌ను నమ్ముకున్న ప్రతి అభ్యర్థికీ న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. గత వైకాపా పాలనలో యువతకు హామీలు, మోసాలు తప్ప ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఇప్పుడు వేలాది మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు వస్తుంటే చూసి ఓర్వలేక నియామక ప్రక్రియపైనే బురదజల్లడం దుర్మార్గమన్నారు.

**స్పోర్ట్స్ కోటాపై తప్పుడు ఆరోపణలు సిగ్గుచేటు..**

**క్రీడాకారుల ప్రతిభకు కూటమి పెద్దపీట**

స్పోర్ట్స్ కోటా నియామకాలపై వైకాపా చేస్తున్న ఆరోపణలను జీవీ తీవ్రంగా ఖండించారు. రూ.15 లక్షల నుంచి రూ.30 లక్షలు తీసుకుని నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగాలు ఇచ్చారంటూ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారుల ప్రతిభకు పెద్దపీట వేస్తోందని, అధికారిక రికార్డుల్లో ఉన్న ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత నిర్ధారించిన తర్వాతే నియామకాలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే బయటపెట్టాలని, అసత్య ప్రచారాలతో యువతను గందరగోళానికి గురిచేయొద్దని హితవు పలికారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన వైకాపాకు విద్యావ్యవస్థపై మాట్లాడే అర్హత లేదుగత వైకాపా ప్రభుత్వ హయాంలో కరోనా సమయంలో ఉపాధ్యాయులను




మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన చరిత్ర జగన్ ప్రభుత్వానిదని జీవీ గుర్తుచేశారు. ఉపాధ్యాయులకు కనీస గౌరవం ఇవ్వని వారు ఇప్పుడు విద్యావ్యవస్థ, ఉపాధ్యాయ నియామకాల గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. కూటమి ప్రభుత్వంలో నిర్వహించే డీఎస్సీ నియామకాలు పారదర్శకత, ప్రతిభ, అర్హత ప్రాతిపదికగానే జరుగుతాయని జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. నిరుద్యోగ యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం మానుకోవాలని వైకాపా నేతలకు సూచించారు. అర్హత, ప్రతిభ ఉన్న ప్రతి యువతకు న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

10.09.26 గురువారం


## స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సమర సన్నద్ధం కావాలి

### గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కదలాలి

### మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, జంకె వెంకటరెడ్డి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 9)

స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సమర సన్నద్ధం కావాలని,పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మార్కాపురంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ శ్రేణులకు అత్యంత కీలకమన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైఎస్సార్‌సీపీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. అధికార పార్టీ ఒత్తిళ్లకు, దౌర్జన్యాలకు కార్యకర్తలు ఏ మాత్రం భయపడాల్సిన అవసరం లేదన్నారు.

**కార్యకర్తలకు నేను అండగా ఉంటా..**

ఎలాంటి పరిస్థితుల్లో నైనా వెనక్కి తగ్గేది లేదు అని భరోసా ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవు, రాజకీయాల్లో మార్పు సహజం, త్వరలో మనకు మంచి రోజులు వస్తాయి అని అన్నా రాంబాబు పేర్కొన్నారు.

## మా కొండలు జిందాల్‌కు ఇవ్వద్దు మా గ్రామాలను బలి చేయవద్దు

### ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే ప్రభుత్వం ముందుకు వెళ్లాలి

### జిందాల్ కు వ్యతిరేకంగా ఐదు గ్రామాల ప్రజలు నిరసన

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 9)

జిందాల్ సంస్థకు మా కొండలను ఇచ్చి మా గ్రామాలను బలి చేయవద్దని జిల్లాలోని ఐదు గ్రామాలకు చెందిన ప్రజలు నిరసన చేపట్టారు. యరజర్ల కొండ వద్ద యరజర్ల, కొణిజేడు, మర్లపాడు, సర్వేరెడ్డిపాలెం, కందులూరు గ్రామాలకు చెందిన 13 వందల ఎకరాలు జిందాల్ కంపెనీకి కట్టబెట్టడానికి నిరసిస్తూ ఆయా గ్రామాల ప్రజలు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీరి నిరసన కార్యక్రమానికి మాజీ రాష్ట్ర మంత్రి, వైసిపి కొండేపి నియోజకవర్గం ఇంచార్జ్ ఆదిమూలపు సురేష్ హాజరై మాట్లాడుతూ జిందాల్ స్టీల్ కంపెనీ వాళ్ళు కొణిజేడు ప్రాంతంలో ఐరన్ ఓర్ మైనింగ్ చేస్తూ, ఇక్కడే శుద్ధి చేసే కార్యక్రమానికి శ్రీకారం చెబుతున్నారు అది ప్రజాభిప్రాయానికి భిన్నంగా, ప్రజాభిప్రాయం తీసుకోకుండా ప్రారంభించాలని చూడటం దుర్మార్గమైనదన్నారు. 2011లోనే ప్రజాభిప్రాయం కోసం వస్తే దానిని వ్యతిరేకించిన కూడా నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జెఎస్డబ్ల్యు ఆపరేటర్ గా చూపుతూ ఆపరేటర్కు 89%, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు 11% తోటి మేమే చేస్తున్నాం అన్న చందంగా జె ఎస్ డబ్ల్యూ వారితో ప్రభుత్వం అనుమతులు ఇవ్వటం దుర్మార్గమైన చర్య అన్నారు. వారికి మద్దతుగా నేడు పార్టీలకతీతంగా వైసిపి, సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాలు అండగా నిలుస్తున్నాయన్నారు. 2015లో 47 కండిషన్లతో అనుమతులు ఇచ్చిన ఎన్విరాన్మెంట్ అనుమతులను పట్టుకుని నేడు మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాకు క్లియరెన్స్ ఉంది, రేపు మాపో డ్రిల్లింగ్ మొదలు పెడతాం అన్న చందంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొణిజేటిలో 300 ఎకరాలు, కందులూరు లో 100 ఎకరాలు, మర్లపాడు లో 300 ఎకరాలు, యరజర్లలో 300 ఎకరాలు, సర్వేరెడ్డిపాలెంలో 200 ఎకరాలు మొత్తం1300 ఎకరాలలో తవ్వకాలు జరిపి, ఇనుమును శుద్ధి చేయటం ద్వారా భూగర్భ జలాలు అడుగంటి పోతాయి, 500 ఎకరాల చెరువులలోని నీరు కలుషితమైపోతుంది, తాగునీరు ఉండదు, సాగునీరు ఉండదు, వందల ఎకరాలు బీడు బారి పోతాయి, వాయు కాలుష్య కారణంగా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు పడే అవకాశాలు ఉన్నాయి, ఊపిరితిత్తుల వ్యాధులు, కిడ్నీ వ్యాధులు, క్యాన్సర్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా ▶మిగతా4లో





## అర్హులైన ప్రతీ ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోండి

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

### నూతన పెన్షన్ల దరఖాస్తుల ప్రక్రియపై అధికారులతో సమీక్ష



**దరఖాస్తుదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు.**

**ఈ నెల 16వ తేదీలోగా దరఖాస్తుల స్వీకరణ పూర్తి చేయాలని ఆదేశం**

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 9)

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా అధికారులు పూర్తి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశించారు. నూతన పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ, వివిధ శాఖలు పాటించాల్సిన విధివిధానాలు మరియు స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో చేపడుతున్న ఏర్పాట్లపై బుధవారం మార్కాపురం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులుతో కలిసి ఆమె ఈ ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ▶మిగతా4లో

## అరెస్టుతో అణచాలనుకున్నారు

### ప్రజాతీర్పుతో చరిత్ర తిరగరాసింది

### సెప్టెంబర్ 9న చంద్రబాబును అక్రమంగా నిర్బంధించిన నాటి వైసీపీ సర్కారు

### అదే కక్షకు 164 సీట్లతో ప్రజల సమాధానం

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టెంబర్ 9)



ఒక విజనరీ నాయకుడిని అక్రమ కేసులతో జైలుకు పంపి రాజకీయంగా సమాధి చేయొచ్చని భావించారు.. కానీ చరిత్ర మరోలా తీర్పు చెప్పింది. బస్సు తలుపులు బద్దలు కొట్టి సీఎం చంద్రబాబును అరెస్టు చేసిన సెప్టెంబరు 9 నాటి చీకటి.. 2024 ఎన్నికల నాటికి 164 సీట్ల ప్రజా విజయంగా వెలుగులు విరజిమ్మింది. అక్రమ నిర్బంధంతో అణచాలనుకున్న నాయకుడికి ప్రజలు అండగా నిలిచి తిరుగులేని ప్రజాబలాన్ని అందించారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే ఏలూరి మీడియాతో మాట్లాడారు... తెలుగువారికి సెప్టెంబరు 9 ఒక చీకటి రోజని, మూడేళ్ల క్రితం ఇదే రోజున ఎలాంటి తప్పు చేయని మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని నాటి వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్షతో అక్రమంగా అరెస్టు చేసిందని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, నాటి వైసీపీ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్నారనే అక్కసుతోనే తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు.

**బస్సు తలుపులు బద్దలు కొట్టి..** చంద్రబాబును అరెస్టు చేసిన తీరు ప్రజాస్వామ్య విలువలను అవమానించేలా ఉందని ఏలూరి అన్నారు. అర్ధరాత్రి హైడ్రామా నడుమ బస్సు తలుపులు బద్దలు కొట్టి మరీ అరెస్టు చేయడం నాటి ప్రభుత్వ కక్ష సాధింపు వైఖరికి నిదర్శనమన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో ఎలాంటి తప్పు చేయని చంద్రబాబును అక్రమంగా నిర్బంధించి 53 రోజుల పాటు రాజమహేంద్రవరం జైలులో ఉంచి వేధించారని పేర్కొన్నారు.

**కుటుంబం మొత్తం కార్యకర్తలకు అండగా..** చంద్రబాబు అరెస్టుతో పార్టీ శ్రేణులు ఆందోళనకు గురైన సమయంలో యువనేత నారా లోకేశ్ తన పాదయాత్రను తాత్కాలికంగా నిలిపివేసి కార్యకర్తలకు అండగా నిలిచారని ఏలూరి తెలిపారు. ఏనాడూ ఇంటి నుంచి బయటకు రాని నారా భువనేశ్వరి ‘నిజం గెలవాలి’ యాత్రతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రజలను, కార్యకర్తలను చైతన్యపరిచారని చెప్పారు. భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి రాజమహేంద్రవరంలోనే ఉంటూ కార్యకర్తల్లో మనోధైర్యం నింపారని గుర్తుచేశారు. చంద్రబాబు కుటుంబం చూపిన ధైర్యం, కార్యకర్తల పోరాట స్ఫూర్తి, ▶మిగతా4లో

## ఔత్సాహిక పారిశ్రామికులను ప్రోత్సహించేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 9)



ఔత్సాహిక పారిశ్రామికులను ప్రోత్సాహించే విధంగా జిల్లాలో పలు చర్యలు తీసుకొన్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబు తెలిపారు. భుధవారం అమరావతి నుండి చీఫ్ సెక్రటరి జి సాయి ప్రసాద్ జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటు, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు పై జిల్లా కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యకమానికి జిల్లా కలెక్టర్ పి రాజా బాబు క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిశ్రమల పురోగతి పై వివరిస్తూ జోల్లాలో ▶మిగతా4లో

## చేయని తప్పుకు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారు

### ఆ రోజే వైసీపీ పతనం ప్రారంభమైంది

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టంబర్ 9)

చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నేటితో మూడేళ్ళు పూర్తయిన సందర్భంగా కొండపిలో కొవ్వొత్తులు వెలిగించి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ నేడు చీకటి రోజు, సరిగ్గా 3 ఏళ్ల క్రితం ఇదే రోజున చేయని తప్పుకు నంద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబుని అక్రమ అరెస్టు చేశారు. ఆ రోజే వైసీపీ పతనం ప్రారంభమైంది. చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ




ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు నిరసనలు తెలిపారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా కడిగిన ముత్యంలా చంద్రబాబు జైలు నుంచి బయటకి వచ్చారు. ఎప్పటికైనా నిజం గెలుస్తుందనేదానికి ఇదే నిదర్శనం. చంద్రబాబు అక్రమ అరెస్ట్ తోనే ప్రజలు వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ఫ్యాన్ రెక్కలు విరిచారని మంత్రి స్వామి అన్నారు

# మా కొండలు జిందాల్‌కు ఇవ్వద్దు మా గ్రామాలను బలి చేయవద్దు








ఎక్కడ మైనింగ్ ఎక్కడ జరుగుతుంది అని ఎదురు ప్రశ్నించడం హాస్యాస్పదమన్నారు. సమస్యపై గ్రామస్తులందరూ కలెక్టర్ కి ఇప్పటికి రెండు పర్యాయాలు గ్రామ ప్రజల సంతకాలతో అర్జీలు ఇచ్చినప్పటికీ కనీస స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత భూమిలో కేవలం ఐరన్ ఫోర్ కేవలం 30 శాతం ఉందని, దీనిని మరింత శుద్ధి చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీయటం తప్ప ఇంకేమీ లేదని పేర్కొన్నారు. రూ. 1000 కోట్లతో ప్రాజెక్టు పెట్టడం వల్ల ఇక్కడ స్థానికులకు వచ్చే ఉద్యోగాలు ఏంటో చెప్పాలని నిలదీశారు. చివరికి వీరికి వచ్చే ఉద్యోగాలు కొండగుట్టలో తవ్వకాలు తవ్వే పని తప్ప ఇంకేమీ ఉండదన్నారు. గ్రామస్తులతో ఏమీ చెప్పకుండా,, అభిప్రాయం సేకరించకుండా ఏలా పనులు మొదలు పెడతారని ప్రశ్నించారు. కేవలం నీ లాభాల కోసం 25 వేలమంది ప్రజల ప్రాణాలను జిందాల్ కంపెనీకి అమ్మి వేస్తారా అన్నారు. మమ్మల్ని తాకట్టు పెడతారా అని ప్రశ్నించారు. జిందాల్ కంపెనీ ఏర్పాటు చేయడం ద్వారా చివరికి పశువులు పక్షులు కూడా ఇబ్బంది పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తన అభిప్రాయాన్ని వెనకకు తీసుకొని, ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**సరైన పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరించలేదు**

**కోటిరెడ్డి :** ప్రభుత్వం సరైన పద్ధతిలో జిందాల్ విషయంలో వ్యవహరించలేదు. ప్రభుత్వమే దీనిని ఒక వ్యర్థ స్థలంగా నిర్ధారించింది. దానిని పట్టుకొని జిందాల్ కంపెనీ అనుమతులు వచ్చాయంటూ పేర్కొంటున్నారు. గత ప్రభుత్వ హయాం కాలంలో ఈ వేస్ట్ ల్యాండ్ లోని 25 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఇది వేస్ట్ లాంటి అయితే ఇళ్ల స్థలాలకు ఎలా పనికి వస్తుంది ప్రభుత్వమే చెప్పాలి. బర్రెలకు, గొర్రెలకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పడం ద్వారా ఇళ్ల స్థలాలు వెనక్కిపోయాయి. మరి ఇప్పుడు బర్రెలకి గొర్రెలకు కాకుండా ఫ్యాక్టరీ పెట్టుకోడానికి ఎలా అనుమతులు ఇచ్చారో ప్రభుత్వం చెప్పాలి.

**ప్రజాభిప్రాయ ప్రకారమే ఫ్యాక్టరీ నిర్మించాలి**

**రాజశేఖర్‌రెడ్డి :** ఐదు గ్రామాల ప్రజల ప్రజాభిప్రాయం సేకరించిన తర్వాత మాత్రమే జిందాల్ కంపెనీ ఫ్యాక్టరీ పనులు చేపట్టాలి. ఈ గ్రామాలలో దాదాపు 70 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవించే వాళ్ళు ఉన్నారు. జిందాల్ కంపెనీ ఏర్పాటుతో పంట పొలాలు నాశనమై పోవటమే కాకుండా, సాగునీరు తాగునీరు ఇబ్బందులు తలం చుతాయి. గొర్రెల కాపరులు, పశువుల కాపరులు ఇబ్బందుల పాలవుతారు. కలుషిత నీరు, గాలి కారణంగా ప్రజలు రోగాల బారిన పడతారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి.

**జిందాల్ వద్దు**

**టి ప్రభాకర్, సిపిఐ నాయకులు**

యరజర్ల కొండలలో జిందాల్ కంపెనీ ఏర్పాటు చేయవద్దు. దీని కారణంగా పచ్చని పంట పొలాలు నాశనం అయిపోతాయి. ప్రజలు తమ జీవనోపాధిని కోల్పోతారు. రోగాల బారిన పడతారు. కనీసం పంచాయితీ అనుమతులు, తీర్మానం కూడా లేకుండా కంపెనీ ఎలా ఏర్పాటు చేస్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచన చేయాలి.

**ప్రైవేటుకు పట్టం**

**టి రాము, సిపిఎం నాయకులు**

ప్రజా సొమ్మును ప్రైవేటుకు అప్పగించడంలో ప్రభుత్వం ఎంతో ఉత్సాహం చూపుతుంది. కేవలం ఆపరేటర్ గా ఉన్న జిందాల్ సంస్థకు 89 శాతం, మైనింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఇవ్వటం ద్వారానే ప్రభుత్వం తన తీరును బహిర్గతం చేసింది. దీని కారణంగా కార్పొరేట్ శక్తులకు జేబులు నింపడమే తప్ప, ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. నిరసన తెలిపిన జిందాల్ ఫ్యాక్టరీ పనులు స్టార్ట్ అయిన దగ్గరికి వెళ్లాలని అనడంతో పోలీసులు వాళ్ళని ఆపడం జరిగింది. ఐదుగురును మాత్రమే వాళ్ళ దగ్గరికి పంపిస్తామని చెప్పడంతో ఐదుగురు వెళ్లి జిందాల్ ఫ్యాక్టరీ ఆఫీసర్‌కి అర్జీ ఇచ్చి వచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన ఎంపీడీఓ శ్రీనివాసరావు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 9)**

స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బుధవారం మండలంలోని పలు పోలింగ్ స్టేషన్లను ఎంపిడిఓ శ్రీనివాసరావు సందర్శించి, పరిశీలించారు. మండలంలోని మల్లవరం, జువ్వలేరు, ఓబులక్కపల్లి గ్రామాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్లను ఆయన పరిశీలించి బిఎల్‌ఓలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావుతో పాటు బిఎల్‌ఓలు మల్లవరం పంచాయతీ సెక్రెటరీ మారెళ్ల పద్మ, ఓబులక్కపల్లి పంచాయితీ సెక్రెటరీ నక్కా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీ పై శిక్షణ



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టంబర్ 9)**

ఎల్‌సిడిసి కార్యక్రమంలో భాగంగా మార్కాపురం జిల్లాలోని వైద్యారోగ్యశాఖ కార్యాలయం నందు జిల్లాలోని వైద్యాధికారులందరికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె రాహుల్ ఆధ్వర్యంలో లెప్రసీ పై ప్రజెంటేషన్ ద్వారా ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నెల 11వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఆశా కార్యకర్తలు, వాలంటీర్స్ కలిసి ఒక బృందంగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి శరీరం పై వుండే మచ్చల గురించి సర్వే చేస్తారని డాక్టర్ రాహుల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనష్షే పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, శరీరం పై అనుమానిత మచ్చలు ఉంటే తప్పక గుర్తించి వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వేలాన్స్ ఆఫీసర్ డాక్టర్ యాగ్నిక్, ఎపిడమాలజిస్ట్ డాక్టర్ రోహిత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు అందరికీ డాక్టర్ రాహుల్ కుష్టు వ్యాధిని గుర్తించడంలో పూర్తి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ కెపి దేవకుమార్, హెచ్ఈఓ శ్రీకాంత్, జిల్లాలోని వైద్యాధికారులు అందరూ పాల్గొన్నారు.

## అరెస్టుతో అణచాలనుకున్నారు ప్రజాతీర్పుతో చరిత్ర తిరగరాసింది

ప్రజల మద్దతు కలసి నాటి కక్ష సాధింపు రాజకీయాలకు బలమైన సమాధానంగా మారాయని అన్నారు.

**జగన్ ప్రిజనరీ.. చంద్రబాబు విజనరీ:** జగన్ ప్రిజనరీ.. చంద్రబాబు విజనరీ అన్న విషయం రాష్ట్ర ప్రజలకే కాదు.. దేశ ప్రజలకు కూడా తెలుసని ఏలూరి వ్యాఖ్యానించారు. నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో చంద్రబాబు నిజాయితీ, నిబద్ధతతో ప్రజాసేవకు అంకితమయ్యారని తెలిపారు. చంద్రబాబును అక్రమ కేసులతో అణగదొక్కాలని చేసిన ప్రయత్నాలకు ప్రజలే ఎన్నికల్లో సమాధానం చెప్పారని అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి ఏకంగా 164 సీట్లతో చారిత్రాత్మక విజయాన్ని అందించి చంద్రబాబు నాయకత్వంపై తమకు ఉన్న విశ్వాసాన్ని ప్రజలు చాటుకున్నారని పేర్కొన్నారు.

**చివరకు న్యాయమే గెలిచింది:** చంద్రబాబు పై పెట్టిన కేసుల విషయంలో న్యాయస్థానాల్లో ఆయనకు ఊరట లభించిందని, చివరకు నిజమే గెలిచిందని, న్యాయమే నిలిచిందని ఏలూరి అన్నారు. నిజాయితీకి ఓటమి ఉండదని, అక్రమాలు, కక్ష సాధింపులు ఎన్నాళ్లూ నిలవవని చంద్రబాబు విషయంలో మరోసారి రుజువైందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, అమరావతి నిర్మాణం, పోలవరం, వెలిగొండ వంటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంతో పాటు యువతకు ఉపాధి, బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఒక నాయకుడిని అరెస్టు చేసి అణచాలని ప్రయత్నించిన సెప్టెంబర్ 9.. అదే నాయకుడికి ప్రజలు అండగా నిలిచి చరిత్రాత్మక విజయాన్ని అందించిన ప్రజాస్వామ్య విజయగాథగా మారింది. కక్ష సాధింపు రాజకీయాలకు కాలమే సమాధానం చెబుతుంది.. ప్రజల తీర్పే అంతిమ తీర్పు. చంద్రబాబు విషయంలో అది మరోసారి రుజువైందని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సమర సన్నద్ధం కావాలి

టీడీపీ నాయకులకు ధీటుగా నిలబడి, ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం మరోసారి హామీలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. వైఎస్ జగన్ పొదిలి పర్యటన సందర్భంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తల పై కేసులు పెట్టడం ద్వారా కార్యకర్తల గొంతును అణచివేయాలని చూశారని ఆరోపించారు. అయితే ఎన్ని ఒత్తిళ్లు, ఇబ్బందులు ఎదురైనా వైఎస్సార్‌సీపీ శ్రేణులు వెనుకడుగు వేయబోవని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పై పోరాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నా రాంబాబు పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం మరింత పెంచుకుని, ఐక్యంగా ముందుకు సాగితే విజయాన్ని సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోండి

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయాల్లో పనిచేస్తున్న డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లకు వెంటనే ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, నూతన పెన్షన్ల నిబంధనలు మరియు దరఖాస్తు విధివిధానాలపై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆదాయ, మరణ ధృవీకరణ పత్రాలు, నో మ్యారేజ్ సర్టిఫికెట్ల కోసం వచ్చే దరఖాస్తుదారులకు తహసీల్దార్లు ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా సర్టిఫికెట్లు అందించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ సమయంలో ప్రజలు ఇబ్బంది పడకుండా స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో మంచినీరు, నీడ, ఇతర కనీస సదుపాయాలు కల్పించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. నూతన పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఈ నెల 16వ తేదీ నాటికి విజయవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను నిర్దేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివనారాయణ, డీఎల్‌పీవో పద్మావతి, జిల్లాలోని వివిధ మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఔత్సాహిక పారిశ్రామికులను ప్రోత్సహించేలా చర్యలు

బిజినెస్ సమ్మిట్ ద్వారా సుమారు 3 నుండి నాలుగు వందల కోట్ల రూపాయల మేర ఎంఓయూ జరిగిందని, 52 పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు సంబందిత పరిశ్రమల శాఖా సెక్రటరికి పంపడం జరిగిందని వివరించారు. స్థానికులు పరిశ్రమల స్థాపనకు ఆసక్తి చూపుతున్నరని, అందుకు తగిన చర్యలు చేపట్టామన్నారు. నాలుగు పరిశ్రమల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఐఐసి జోనల్ మేనజర్ మదన్ మోహన్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నాగరాజుపల్లిలో ఎంఎస్‌ఎంఈ పార్క్

**మరో అడుగు ముందుకుభూసేకరణకు రూ.3.25 కోట్లు మంజూరు చేసిన ఏపీఐఐసీ**

**తొలి దశలో 20 ఎకరాల సేకరణకు నిధులు విడుదల**

**మొత్తం 89.61 ఎకరాల్లో పార్క్ ఏర్పాటుకు ప్రతిపాదనలు**

**పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే ఏలూరి కృషి**

**యువతకు పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు**

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌కు ధన్యవాదాలు**

**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టంబర్ 9)**

మార్టూరు మండలం నాగరాజుపల్లి పరిధిలో ఎంఎస్‌ఎంఈ పార్క్ ఏర్పాటు దిశగా భూసేకరణ ప్రక్రియ మరో ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టు కోసం అవసరమైన భూసేకరణ వ్యయం విడుదలకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (ఏపీఐఐసీ) తాజాగా ఆమోదం తెలిపింది. పర్చూరు నియోజకవర్గంలో పారిశ్రామిక ప్రగతి కోసం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేస్తున్న నిరంతర కృషికి ఈ నిర్ణయం మరో నిదర్శనంగా నిలుస్తోంది.

**89.61 ఎకరాల్లో పార్క్.. తొలి దశలో 20 ఎకరాలు**

నాగరాజుపల్లి గ్రామంలో సర్వే నంబర్లు 516, 517, 528, 529, 530 నుంచి 536 వరకు మొత్తం 89.61 ఎకరాల అసైన్డ్ భూమిని ఎంఎస్‌ఎంఈ పార్క్ ఏర్పాటు కోసం భూసేకరణ చట్టం కింద సేకరించేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. మొత్తం విస్తీర్ణానికి పరిహారం సుమారు రూ.14.56 కోట్లుగా అంచనా వేయగా, 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఎకరాకు ప్రాథమిక విలువ రూ.6.50 లక్షలుగా నిర్ధారించి, తుది పరిహారం ఎకరాకు రూ.16.25 లక్షలకు చేరినట్లు ఏపీఐఐసీ ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే మొత్తం భూమిని ఒకేసారి సేకరించకుండా దశలవారీగా చేయాలని నిర్ణయించారు. తొలి దశగా 20 ఎకరాలను సేకరించాలని నిర్ణయించారు. ఇందుకోసం అవసరమైన సుమారు రూ.3.25 కోట్ల మొత్తాన్ని బాపట్ల జిల్లా భూసేకరణ అధికారి, జిల్లా యంత్రాంగానికి జమ చేసేందుకు ఏపీఐఐసీ మంజూరు ఇచ్చింది.

**పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కృషి**

పర్చూరు నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించేందుకు, యువతకు పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిరంతరం కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలో పారిశ్రామికవేత్తలను ఆకర్షించి, పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారు. నాగరాజుపల్లిలో ఎంఎస్‌ఎంఈ పార్క్ ఏర్పాటు కోసం పలుమార్లు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలించింది.

**సీఎం, మంత్రులు కృతజ్ఞతలు..**

ఈ ప్రాజెక్టుకు భూసేకరణ వ్యయం మంజూరు కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మంత్రి నారా లోకేష్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావులకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. వీరందరి సహకారంతోనే నాగరాజుపల్లి ఎంఎస్‌ఎంఈ పార్క్ ప్రతిపాదన వేగంగా ముందుకు సాగిందని, పర్చూరు నియోజకవర్గంలో పారిశ్రామికీకరణకు, యువతకు ఉపాధి అవకాశాల విస్తరణకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

## రహదారుల అభివృద్ధికి బాటలు

**ఆర్‌అండ్‌బీ రహదారుల నిర్మాణానికి భూమిపూజ**

**దేవరపల్లికి 3 కి.మీ. రూ.1.76 కోట్లు**

**ఏదుబాడుకు 1 కి.మీ. రూ.26 లక్షలు**



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టంబర్ 9)**

నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి మరో అడుగు పడింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న దేవరపల్లి, ఏదుబాడు రహదారుల నిర్మాణ పనులకు బుధవారం భూమిపూజ నిర్వహించారు. పర్చూరు నియోజకవర్గ అబ్జర్వర్ షమీమ్‌ఖాన్ సమక్షంలో స్థానిక, మండల పార్టీ నాయకులు కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవరపల్లి రహదారిలో 3 కిలోమీటర్ల మేర నిర్మాణానికి రూ.1.76 కోట్లు మంజూరయ్యాయి. ఏదుబాడు రహదారిలో ఒక కిలోమీటర్ మేర పనులకు రూ.26 లక్షలు కేటాయించారు. ఈ పనులు పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. భూమిపూజ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు కొల్లా శ్రీనివాసరావు, డైరెక్టర్ శంషుద్దీన్, కొరటాల సురేష్, కాపు రవిచంద్ర, రావి రమణయ్య, రంగనాథ్ బాబు, వెంకట్‌రావు, కోటేశ్వరావు, తన్నీరు శివరామయ్య, అప్పలనేని వెంకటేశ్వర్లు, గిరి, రామ్ మోహన్‌రావు, ఏసుపాదం, పున్నయ్య, అంకమ్మ, శ్రీను వాసరావు, వాసు, మామిడిపాక హరి, తదితరులు పాల్గొన్నారు. రహదారి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని నాయకులు సూచించారు.

## మున్నంవారిపాలెంలో సందడి చేసిన డప్పు శ్రీను



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 9)
తెలుగు రాష్ట్రాల్లో అయ్యప్ప భజన పాటలకు కేరాఫ్ ఆయి ఇరుముడి చిత్రంలో మల్లెపూల పల్లకి సాంగ్ ఎంతో పాపులర్ అయిన డప్పు శ్రీను చిన్నగంజాం మండలం మున్నంవారిపాలెం నందు వేంచేసిన శ్రీ పద్మాల అంకమ్మ అమ్మవారి దేవలయన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మున్నం లక్ష్మణ్ రెడ్డి అధ్వర్యంలో భాలకోటేశ్వర భజన సంఘం సభ్యులు, గ్రామస్తులు స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శిన అనంతరం సంప్రదాయ డప్పు చప్పుళ్లతో భక్తి పాటలను ఆలపించడంలో ప్రత్యేక గుర్తింపు పొందిన డప్పు శ్రీను ను పూలమాలలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వివోఏ మృతి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 9)
మండలంలోని రాములవీడు గ్రామానికి చెందిన పల్లె పోగు అలీషా రావు (38) పొదిలిలో విధులు ముగించుకొని రాజంపల్లి వైపు వెళ్తూ




ఉండగా దర్శి నుంచి పొదిలికి వస్తున్న శ్రీ గౌతమి గ్రామర్ స్కూల్ బస్సు ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో అలీషా రావు సంఘటన స్థలంలో మృతి చెందారు. ముత్తూట్ అలీషా రావు కు భార్య అరుణ ఇద్దరు కుమారులు ఓ కుమార్తె ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ సూరెడ్డి రాజేష్ సంఘటానా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## బాబూలాల్ కు ట్రై సైకిల్ పంపిణీ






(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 9)
మండల కేంద్రమైన పొన్నలూరులో బుధవారం1983-84 బ్యాచ్ పూర్వ విద్యార్థులు వికలాంగుడైన బాబూలాల్ కు రూ.15,000 విలువగల ట్రైసైకిల్ ను, బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. బాబూలాల్ మాట్లాడుతూ నాకు సైకిల్ పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని నా అవసర నిమిత్తం నాకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న సభ్యులు పాలడుగు కృష్ణ ప్రసాద్, కంద్రాతి వెంకటసుబ్బారావు, గొల్లపూడి నారాయణ, ఉన్నం నరసింహారావు, షేక్ అబ్దుల్ గఫూర్, నల్లపనేని నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకాభివృద్ధికి పటిష్టమైన అడుగులు

### ఎత్తిపోతల జలపాతానికి ప్రత్యేక ఆకర్షణగా జీప్ రైడ్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జూలకంటి





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 9)
కూటమి ప్రభుత్వ హయంలో పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గ పరిధిలో పర్యాటకాభివృద్ధికి పటిష్టమైన అడుగులు పడుతున్నాయని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంరెడ్డి వెల్లడించారు. బుధవారం మండల పరిధిలోని ప్రముఖ పర్యటక కేంద్రమైన ఎత్తిపోతల జలపాతం వద్ద ఏపీ టూరిజం, రెయిన్ బో ఎంటర్టైన్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిప్ రైడ్, జిప్ సైక్లింగ్ కార్యకలపాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. సాహసవంతమైన రైడ్ ను పచ్చజెండా ఊపి, పర్యటకులను ప్రోత్సహించారు. అనంతరం గ్రామీణ బ్యాంకు వారి సౌజన్యంతో నాగార్జునకొండ మ్యూజియానికి సుమారు రూ.16 లక్షల విలువైన రెండు బ్యాటరీ వాహనాలను అందజేయగా.. వాహనాలను ప్రారంభించారు.

**చారిత్రాత్మక వారసత్వ సంపద అభివృద్ధే ధ్యేయం ఎమ్మెల్యే జూలకంటి**

చారిత్రాత్మక పల్నాడు ప్రాతంలో వారసత్వ సంపదను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సారధ్యంలో పర్యాటకాభివృద్ధి పరుగులు పెడుతోందని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో విజపురిసౌత్ ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర.., ప్రభుత్వాలు భారీగా నిధులు మంజూరు చేస్తున్నాయని వెల్లడించారు. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద విజయపురిసౌత్ వద్ద రూ. 25 కోట్లతో బౌద్ధ వారసత్వం, సాంస్కృతిక అనుభవాన్ని పెంపొందించడానికి బెస్ట్ డిస్టినేషన్ డెవలప్మెంట్ గా ఈ ప్రాంతాన్ని పర్యటకంగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. సాగర్ వద్ద బౌద్ధ వారసత్వ కట్టడాలు, ఉద్యానవనాలు, చారిత్రాత్మక చిహ్నాల నిర్మాణం, అనుపు వద్ద పర్యాటక సదుపాయాల మెరుగుదల, 3డి హోలోగ్రామ్ సిస్టమ్, లైవ్ఇంటరాక్టివ్ టచ్ స్క్రీన్ వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. చంద్రబాబు తీసుకొచ్చిన పబ్లిక్.., ప్రైవేటు పార్టనర్ షిప్ విధానంలో అన్నీ రంగాలు అభివృద్ధిని సాధిస్తున్నాయని,ఏపీ పర్యటకాభివృద్ధి శాఖ ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడం శుభపరిణామని అన్నారు. రెయిన్ బో ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ ఎత్తపోతలలో రూ. 1 కోటి 71 లక్షలతో నిర్మించిన జిప్ రైడ్, జిప్ సైక్లింగ్ కార్యకలపాలను పర్యటకులు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళీ, తహశీల్దార్ కిరణ్ కుమార్, టూరిజం డీఎం కృష్ణచైతన్య, డీటీవో నాయుడమ్మ, యూనిట్ మేనేజర్ బ్రహ్మయ్య, రెయిన్ బో ఎంటర్టైన్మెంట్ ప్రతినిధులు ఖాజా మొయిద్దీన్, జెస్టిన్ జోసఫ్ , కూటమి పార్టీల నాయకులు గుండాల శ్రీను, రాజబోయిన మధు, వీరాస్వామి, సుధాకర్ రెడ్డి, సైదారావు, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు వస్తువులు పంపిణీ




(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టంబర్ 9)
మండల కేంద్రమైన తర్లుపాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 20 మంది పేద విద్యార్థిని, విద్యార్థులకు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వాటర్ బాటిల్స్ స్కెల్లు, పెన్సిల్లు సుమారు రూ.350 విలువ చేసే వస్తువులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం సుధాకర్, ప్రాజెక్టు డైరెక్టర్, చైర్మన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫర్ బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ భాస్కర్ బాబు పాఠశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తల్లిదండ్రులతో సమావేశమై బిగ్ హెల్ప్ సంస్థ కార్యక్రమాలను వారికి వివరించి విద్యార్థుల భవిష్యత్తు విద్య ద్వారా మాత్రమే రూపొందుతుందని, దానికి బిగ్ హెల్ప్ సంస్థ సహాయ, సహకారాలు అందిస్తుందని తెలిపారు. పాఠశాల ప్రాజెక్టు డైరెక్టర్ గోసు శ్రీనివాసులు, అవార్డు డైరెక్టర్ కె ప్రదీప్ కుమార్, గ్రీన్డే కోఆర్డినేటర్ ఎన్ సురేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు హెల్ప్ సంస్థ చైర్మన్ షేక్ చాంద్ భాషాకి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఈ పాఠశాలలో ప్రతి నెల వారికి అవసరమయ్యే విద్యాసామగ్రిని, ఇతర అవసరాలను అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ తాము కూడా సంస్థలో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫర్ బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ భాస్కర్ బాబు పాఠశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తల్లిదండ్రులతో సమావేశమై బిగ్ హెల్ప్ సంస్థ కార్యక్రమాలను వారికి వివరించి విద్యార్థుల భవిష్యత్తు విద్య ద్వారా మాత్రమే రూపొందుతుందని దానికి బిగ్ హెల్ప్ సంస్థ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ తాము కూడా సంస్థలో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## నిజం గెలిచింది



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, సెప్టంబర్ 9)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అప్పటి ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడుని అరాచకంగా అరెస్టు చేసిన అప్పటి వైసిపి అరాచక ప్రభుత్వం 53 రోజులు జైల్లో ఉంచి పైశాచిక ఆనందం పొందిన మీదట ఇదే తేదీన విడుదలైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల సందర్భంగా బుధవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు నిజం గెలిచింది కార్యక్రమాన్ని మండలంలోని గొట్లగట్టు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 53 రోజులు జైల్లో ఉంచిన సైకో జగన్‌మోహన్‌రెడ్డి 11 సీట్లకు పరిమితమయ్యాడన్నారు. ఇంత జరిగినా నేటికీ ఆయన వాస్తవాలు తెలుసుకునే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు మాజీ సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్), నాయకులు పరిటాల సుబ్బయ్య, కోనంకి సాల్మన్, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వేముల శ్రీను, పొదిలి తిరుపతయ్య, మల్లిఖార్జున, కాశయ్య, పాపనబోయిన రమణయ్య, పేరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విలువల విద్య పుస్తకాలు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టంబర్ 9)
మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీ లింగారెడ్డి కాలనీలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ ప్రవచన కర్త అయిన చాగంటి కోటేశ్వరరావు నేతృత్వంలో ఎస్‌సిఆర్‌టి రూపొందించిన విలువల విద్య పుస్తకాలను బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె మౌలాలి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే నైతిక విలువలు, సహనం, ఓర్పు, మానవతా విలువలు, మంచి నడవడిక సత్ప్రవర్తన పెంపొందించే మంచి మాటలతో కూడిన విలువల విద్య గల పుస్తకాలను చదివి అందులోని సారాంశాన్ని తెలుసుకొని బాగున్నాయని విద్యార్థులు అన్నారు. విద్యార్థులు ప్రతి రోజూ ఈ మంచి పుస్తకాలను చదవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మౌలాలి విద్యార్థులకు తెలిపారు.

# అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చు కమిషనర్ వెంకట కృష్ణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 9)



ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాలకు పక్కా ఇళ్లను అందించడమే లక్ష్యంగా డిమాండ్ సర్వే చేపట్టామని, అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవచ్చని నగర కమిషనర్ వెంకట కృష్ణయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పీఎం ఆవాస్ యోజన 2.0 పథకానికి అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు సర్వే చేపట్టినట్లు తెలిపారు. ఎక్కడా సొంత ఇల్లు లేని వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని, దరఖాస్తుదారులు తమ ఆధార్, కుటుంబ వివరాలు, ఇతర పత్రాలతో స్వర్ణ వార్డ్ సచివాలయంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. తమ డిమాండ్ సర్వే దరఖాస్తులను వార్డు డేటా ప్లానింగ్, ఆమెనిటేస్ కార్యదర్శి వద్ద గాని, ఓఎంసిలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం ద్వారా గాని అధికారిక వెబ్‌సైట్ నందు స్వయంగా అందించవచ్చని తెలిపారు. ఓఎంసి పరిధిలోని అర్హత కలిగిన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వెలిగొండ ఫీడర్ కెనాల్‌లో గల్లంతైన వ్యక్తి కోసం

# ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిన మార్కాపురం పోలీసులు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 9)
ఈ నెల 5వ తేదీన వెలిగొండ ఫీడర్ కెనాల్ వద్ద నీటిని చూసేందుకు వెళ్లిన దోర్నాల మండలం కటకానిపల్లి గ్రామానికి చెందిన పుప్పాల రాజ్‌కుమార్ (23), పుప్పాల వినయ్‌కుమార్ (23) ప్రమాదవశాత్తు కాలువలోకి జారిపడి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి, గాలింపు చర్యలు చేపట్టారు. మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మార్కాపురం డీఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరంగా చేస్తున్నారు. ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన గజ ఈతగాళ్లు, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతో పాటు మనుషులు వెళ్లి గాలించడానికి వీలులేని ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల సహాయంతో గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ నెల 6వ తేదీ ఉదయం నుంచి వెలిగొండ ఫీడర్ కెనాల్‌తో పాటు నల్లమల్లసాగర్‌లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా, 7వ తేదీ సాయంత్రం పుప్పాల వినయ్‌కుమార్ మృతదేహం లభ్యమైంది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మరో వ్యక్తి పుప్పాల రాజ్‌కుమార్ ఆచూకీ కోసం ప్రస్తుతం 15 మంది ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు పోలీసు సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి, నాలుగు డ్రోన్ల సహాయంతో నల్లమల్లసాగర్ పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. అదనంగా, మరో 15 మంది సభ్యులతో కూడిన ఎస్‌డీఆర్ఎఫ్ బృందం ఈరోజు అక్కడికి చేరుకుని గాలింపు, సహాయక చర్యల్లో పాల్గొననుంది. నల్లమల్లసాగర్‌లోకి ఇటీవల కొత్తగా నీరు చేరడంతో గతంలో చెట్లు, ముళ్లకంచెలు, దట్టమైన ముళ్లపొదలు ఉన్న ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో గాలింపు చర్యలు క్లిష్టంగా మారినప్పటికీ, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసు సిబ్బంది అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తూ ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. రాజ్‌కుమార్ ఆచూకీ లభించే వరకు గాలింపు చర్యలను నిరంతరాయంగా కొనసాగిస్తూ, అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించి పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు కాలువ, సాగర్ పరిసర ప్రాంతాలకు అనవసరంగా వెళ్లవద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నీటిలోకి దిగడం లేదా సెల్ఫీలు తీసుకోవడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని పోలీసులు సూచించారు. పిల్లలు, యువత నీటి ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, పోలీసుల సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.



## చంద్రబాబు అక్రమ అరెస్టుకు గుర్తుగా కొవ్వొత్తుల ప్రదర్శన

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు మూడేళ్లు పూర్తి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 9)
గత జగన్ ప్రభుత్వం అన్యాయంగా, ఆధారాలు లేకుండా చంద్రబాబు గారిని అరెస్టు చేయించి, 53 రోజులపాటు జైలులో నిర్బంధించింది. ఆ చీకటి రోజున గుర్తు చేసుకుంటూ తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు నిజం గెలిచింది కార్యక్రమాన్ని, కందుకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో బుధవారం సాయంత్రం నిర్వహించారు. నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కొవ్వొత్తులు చేతబట్టి జై తెలుగుదేశం, జై చంద్రబాబు, సైకో పీడ వదిలింది-నిజం గెలిచింది అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు 2024 ఎన్నికల్లో వైసిపి ఘోర పరాజయానికి నాంది పలికిందని నేతలు అన్నారు. జగన్ నిరంకుశ పాలనకు ధీటుగా ప్రజలు మంచి తీర్పుఇచ్చారని గుర్తు చేసుకున్నారు. ఫలితంగానే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధివైపు దూసుకు వెళుతోందని తెలిపారు. రాజధాని అమరావతి, పోలవరం, తాజాగా వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాలు పూర్తిచేసి చంద్రబాబు నాయుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షుడు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్యవిభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, ఏఎంసి డైరెక్టర్ మాదాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, క్లస్టర్ ఇన్చార్జిలు వడ్డేళ్ల రవిచంద్ర గొంది నరసింగరావు, పట్టణంలోని పలు వార్డుల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

### 83 మందికి రూ.67.88 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టెంబర్ 9)
ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 83 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.67.88 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆపద సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసా కల్పిస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని మంత్రి స్వామి అన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో సుదీర్ఘ కాలం కూటమి ప్రభుత్వమే అధికారంలో కొనసాగుతుందని మంత్రి డా.స్వామి ధీమా వ్యక్తం చేశారు.





## డిసెంబర్ 5, 6 తేదీల్లో నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో

# 16 ఏళ్ల లోపు బాలబాలికలకు పాడనా తెలుగుపాట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)
ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్ర ప్రదేశ్ 5,6 తేదీలు డిసెంబర్ 2026 లో నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఒంగోలు ప్రాంగణం లో నిర్వహిస్తున్న నాలుగవ ప్రపంచ తెలుగు మహా సభలు - బాలలు సందర్భంగా దివ్యశ్రీ డాక్టర్ భానుమతి రామకృష్ణ వేదిక పై 16 ఏళ్ల లోపు బాల బాలికలకు పాడనా తెలుగు పాట ( కరోకే మాధ్యమం ద్వారా) కార్యక్రమం రెండు రోజుల పాటు పరిషత్తు నిర్వహించనున్నదని అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు ప్రాథమిక పరిశీలన, ఎంపిక కోసం కరోకే మాధ్యమం ద్వారా రెండు గీతాల్ని రికార్డు చేసి ఈమెయిల్ ద్వారా శ్రీ జొన్నలగడ్డ వల్లీ శ్రీ విద్య కి 30 సెప్టెంబర్ లోపున పంపాలన్నారు. ఎంపికయిన వారికి సమాచారం నేరుగా అక్టోబర్ 15 లోపున తెలియజేయబడుతుందన్నారు. ఎంపికయిన వారు రెండు గీతాలు సోలో, యుగళ గీతంలో పాడవలసి వుంటుందన్నారు. తెలుగు సాహిత్య, సంగీత విలువలు ఉన్న గీతాలు పాడాలన్నారు. అశ్లీలమైన గీతాలు, జాతీయ సమైక్యతకు విఘాతం కల్గించే గీతాలు పాడరాదన్నారు. ఎంపిక కాబడిన వారికి స్థానిక డార్మెంటరీ సదుపాయం, స్థానిక రవాణా కలుగు జేయబడతాయన్నారు. వేదిక పై ప్రశంసా పత్రము, శాలువా, పతకంతో సత్కారం ఉంటుందని కార్యదర్శి రెడ్డప్ప ధవేజి, సమన్వయకర్తలు డాక్టర్ కే మురళీధర్‌రెడ్డి, కోగంటి శ్రీకాంత్‌లు తెలిపారు.



## పెద్దపులి మృతి కేసులో రాచర్ల ఎఫ్‌బిఓ పై వేటు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 9)
గిద్దలూరు అటవీ డివిజన్లో సంచలనం సృష్టించిన పెద్దపులి మృతి కేసులో రాచర్ల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్(ఎఫ్బీవో) కె లక్ష్మానాయక్ పై సస్పెన్షన్ వేటు పడింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు గాను ఆయనను సస్పెండ్ చేస్తూ ప్రకాశం జిల్లా అటవీశాఖ అధికారి (డిఎఫ్ఓ) వినోద్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గుండ్లకమ్మ రేంజ్, రాచర్ల బీట్ పరిధిలోని జేపీ చెరువు సమీప నల్లమల అటవీ ప్రాంతంలో గల అంబచెరువు, లెట్టెమడుగు పరిసరాల్లోని లోతు వాగులో జూలై 31న పెద్దపులి కళేబరం లభ్యమైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై గిద్దలూరు ప్రాజెక్ట్ టైగర్ డిప్యూటీ డైరెక్టర్ అధికారుల బృందం క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టింది. ఎఫ్బీవో లక్ష్మానాయక్ తన బీట్ పరిధిలో పులుల రక్షణ, పర్యవేక్షణ బాధ్యతలను గాలికొదిలేశారని విచారణలో తేలింది. ఆయన నిర్లక్ష్యం కారణంగానే వేటగాళ్లు అటవీ ప్రాంతంలోకి అక్రమంగా చొరబడి పెద్దపులిని వేటాడి, దాని శరీర భాగాలను అపహరించినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.

## మండల ప్రజలు వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

ఎస్ఐ సూరెడ్డి రాజేష్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 9)
మండల ప్రజలు వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినాయక మండపాలను ఏర్పాటు చేసే ప్రతి కమిటీ వారు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. మండపాల వద్ద అసాంఘిక శక్తులు ప్రవేశించకుండా నిర్వాహకులు ఎప్పుడూ ఇద్దరు లేదా ముగ్గురు వాలంటీర్లను కాపలాగా ఉంచాలన్నారు. షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్ల ద్వారానే కరెంటు వైరింగ్ చేయించుకోవాలని సూచించారు. జన సంచారానికి, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగని విధంగా రద్దీ లేని ప్రాంతాలలో మండపాలను ఏర్పాటు చేయాలన్నారు. రాత్రి వేళల్లో శబ్ద కాలుష్యం జరగకుండా డీజేలు, లౌడ్ స్పీకర్ల వాల్యూమ్ పరిమితిలో ఉంచాలన్నారు. అర్ధరాత్రి వరకు శబ్దాలు చేయడానికి అనుమతి లేదన్నారు. మండపాల వద్ద టపాసులు కాల్చడం పూర్తిగా నిషేధించబడిందన్నారు. అలాగే పూజా సామాగ్రి, అగరవత్తులు పెట్టేటప్పుడు నిప్పు రవ్వలు మండపానికి తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వినాయక మండపాల వద్ద, నిమజ్జన ఊరేగింపులలో మద్యం సేవించి గొడవలు సృష్టించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే నిర్వాహకుల పై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విగ్రహాల నిమజ్జనాన్ని పోలీసుశాఖ సూచించిన మార్గదర్శకాల ప్రకారం, ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలన్నారు.

రద్దీ ప్రాంతాల్లో మహిళలు, యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారి పై నిఘా ఉంచాలన్నారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఏ చిన్న సమస్య తలెత్తినా, అత్యవసర పరిస్థితి ఏర్పడినా వెంటనే స్థానిక పోలీసులను సంప్రదించాలన్నారు.

## పోలీసుల అనుమతితోనే వినాయక మండపాలు ఏర్పాటు చేయాలి

ఎస్ఐ బి శ్రీకాంత్




(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, సెప్టెంబర్ 9)
వినాయక చవితి పండగ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలి అనుకున్నవారు పోలీస్ వారి అనుమతి తప్పకుండా తీసుకోవాలని ఎస్ఐ బి శ్రీకాంత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా విగ్రహాల నిమజ్జనం, ఊరేగింపు సమయంలో ఏ విధమైన డీజే సౌండ్ పరికరాలు ఉపయోగించరాదన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏ విధమైన అల్లర్లు, ఇతరత్రా వివాదాలు జరిగినా సదరు నిర్వహకుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## పీజీటీ టీచింగ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి




**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 9)**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నూతనంగా ప్రారంభించిన మహాత్మ జ్యోతిబాపూలే ఏపీ బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పీజీటీ బోధన ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కన్వీనర్ పరమేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీ లోపు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. డెమో క్లాసులు నిర్వహించి, ఇంటర్వ్యూ, సర్టిఫికేట్ వెరిఫికేషన్ ద్వారా అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. తెలుగు,హిందీ,ఇంగ్లీష్,మాక్స్, సైన్స్ (ఫిజికల్, బయాలజీ), సోషల్ వంటి సబ్జెక్ట్స్ బోధనకు అభ్యర్థులు తప్పనిసరిగా బీఈడీ తోపాటు పీజీ పూర్తి చేసి ఉండాలని వెల్లడించారు. బాలికల గురుకుల పాఠశాల కావున మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని చెప్పారు. అభ్యర్థులు తమ అప్లికేషన్లను స్వయంగా స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల కార్యాలయంలో అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 9182205634, 8317596367 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## మెరిట్ విద్యార్థికి రూ.15,000 ఆర్థిక సాయం అందించిన 'సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్'

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 9)**




తండ్రి ఆటో డ్రైవర్ తల్లి ఇళ్లలో పని చేస్తుంది వెంకటేశ్వర కాలనీకి చెందిన విద్యార్థి గేరా వరుణ్ కు సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ 15000 కాలేజీ ఫీజు నిమిత్తం చెల్లించి ఆర్థిక అండగా నిలిచింది. బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న వరుణ్ 80% పైగా మార్కులు సాధించాడు. కనీసం కాలేజ్ ఫీజు చెల్లించడానికి కూడా డబ్బులు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న వరుణ్ పరిస్థితి తెలుసుకున్న సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ తక్షణమే స్పందించింది. దాత ప్రవాస భారతీయులు సతీష్, శ్రవణి దంపతుల సహకారంతో కాలేజీ ఫీజు నిమిత్తం రూ.15,000 ఆర్థిక సాయాన్ని ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ చేతుల మీదుగా బాధిత విద్యార్థికి అందజేశారు. ఈ కష్టకాలంలో తక్షణమే స్పందించి సాయం అందించిన సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాషని పలువురు అభినందించారు.

## డప్పు, చర్మకారుల పింఛన్ల పై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి

### ప్రభుత్వం వెంటనే స్పందించాలని నేదరపల్లి జయరాజ్ విజ్ఞప్తి

**(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 9)**



రాష్ట్రంలో డప్పు కొట్టడం, చెప్పులు కుట్టడం వంటి చేతివృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించినప్పటికీ, దరఖాస్తుల నమోదు మరియు లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి గ్రామ సచివాలయాలకు స్పష్టమైన మార్గదర్శకాలు అందకపోవడంతో వృత్తిదారులు అయోమయానికి గురవుతున్నారని మాదిగ సామాజిక వర్గం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల్లోగా అర్హులైన డప్పు, చర్మ కళాకారులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆదేశించినప్పటికీ, ఏయే అర్హతలు ఉండాలి, లబ్ధిదారులను ఏ విధంగా ఎంపిక చేయాలి, ఎలాంటి ధ్రువపత్రాలు సమర్పించాలి అనే విషయాలపై స్పష్టత లేకపోవడంతో దరఖాస్తుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. డప్పులు కొట్టడం, చెప్పులు కుట్టడం వంటి వృత్తులను నమ్ముకుని జీవిస్తున్న పేద కుటుంబాలకు ఈ పింఛన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రభుత్వం ఈ విషయాన్ని సానుకూలంగా పరిగణించాలని కోరారు. అర్హులైన వృత్తిదారులకు పింఛన్లు అందేలా సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా స్పష్టమైన మార్గదర్శకాలను గ్రామ సచివాలయాలకు తక్షణమే అందించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వానికి మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు పెద్ద సంఖ్యలో మద్దతు ఇచ్చిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించి, తమ జీవనాధారమైన చేతివృత్తులపై ఆధారపడిన వారికి న్యాయం చేయాలని కోరారు. పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియను సులభతరం చేసి, అర్హులైన ప్రతి వృత్తిదారుడికి ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని మార్కాపురం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నేదరపల్లి జయరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# వార్డుల పునర్విభజన లోపాలు సవరించాలి

### అధికార పార్టీకి అనుకూలంగా మార్పులంటున్న సిపిఎం

### ఇంటి నంబర్ల ప్రక్రియ పూర్తయ్యాకే విభజన చేపట్టాలని డిమాండ్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 9)**



ఒంగోలు నగర పాలక సంస్థ వార్డుల పునర్విభజనలో లోపాలను సవరించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ నెల 5న విడుదల చేసిన పునర్విభజన నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు, సూచనలతో కూడిన మెమొరాండాన్ని బుధవారం మున్సిపల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ వివేకానందకు అందజేశారు. వార్డుల సరిహద్దులు శాస్త్రీయంగా, ప్రజలకు సౌలభ్యంగా ఉండాలని కోరారు. వార్డుల సరిహద్దుల్లో కాలనీల పేర్లు, ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన భౌగోళిక గుర్తులను స్పష్టంగా నమోదు చేయలేదని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. కొన్ని డివిజన్లలో అధికార పార్టీకి అనుకూలంగా ఉండేలా మార్పులు చేసినట్లు కనిపిస్తోందని ఆరోపించారు. 33, 2వ డివిజన్లలో ఐదు శివారు కాలనీలు, గ్రామాలను కలపడంతో పరస్పర సంబంధం లేని ప్రాంతాలు ఒకే డివిజన్‌లోకి వచ్చినట్లు తెలిపారు. 33వ డివిజన్ పరిధిని సుమారు మూడు కిలోమీటర్ల మేర విస్తరించడం కూడా సరైన విధానం కాదన్నారు. 43వ డివిజన్ సరిహద్దుల్లో 'ఓల్డ్ మైనింగ్ ఆఫీస్' వంటి స్పష్టమైన గుర్తులను నమోదు చేయాలని సూచించారు. ఇవి మచ్చుకు కొన్ని మాత్రమేనని, నోటిఫికేషన్‌లో ఇంకా అనేక లోపాలు ఉన్నాయని తెలిపారు.

**ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోవాలి.....**

వార్డుల సరిహద్దులను ప్రజలకు అర్థమయ్యే భాషలో నిర్ణయించాలని సిపిఎం కోరింది. పునర్విభజన వివరాలను వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచి ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించాలని డిమాండ్ చేసింది. జనాభాతో పాటు ఓటర్ల సంఖ్యను కూడా పరిగణనలోకి తీసుకుని డివిజన్లను సమతుల్యంగా ఏర్పాటు చేయాలని సూచించింది. కొన్ని డివిజన్లు చిన్నవిగా, మరికొన్ని పెద్దవిగా ఉన్నాయని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలనే ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా పునరావృతం చేయరాదని పేర్కొంది.

**ఇంటి నంబర్ల కేటాయింపు పూర్తయ్యాకే...**

నగరంలో ఇంటి నంబర్ల కేటాయింపు ప్రక్రియ ఇంకా పూర్తికాలేదని సిపిఎం నాయకులు తెలిపారు. ఇంటి నంబర్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత వార్డుల పునర్విభజన చేపడితే ప్రజలకు గందరగోళం ఉండదన్నారు. మొత్తం ప్రక్రియను మరోసారి సమగ్రంగా పరిశీలించి, ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని శాస్త్రీయ పద్ధతిలో డివిజన్ల పునర్వ్యవస్థీకరణ చేయాలని కోరారు.అధికారులను కలిసిన వారిలో సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.రమేష్, తంబి శ్రీనివాసులు, నగర నాయకులు సయ్యద్ హుస్సేన్, టి మహేష్, తదితరులు ఉన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టంబర్ 9)**



రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం కొండపి మండలం నెన్నూరుపాడులో నిర్వహించిన "మీ భూమి - మీ హక్కు" కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పబ్లిసిటీ పిచ్చితో నాడు జగన్ పాసు పుస్తకాలపై తమ బొమ్మ వేసుకొని ప్రజాధనం దుర్వినియోగం చేశారు. నేడు రాజముద్రతో రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. రైతు సంక్షేమమే ద్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు పంపిణీ చేస్తున్నాం, సబ్సిడీకి వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రోన్లు అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవతో దేశంలో ఎక్కడా లేనివిధంగా పెట్టుబడి సాయం కోసం ఏడాదికి రూ. 20 వేలు ఇస్తున్నాం. అన్న దాతల ముఖాల్లో చిరునవ్వులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు రైతు సంక్షేమానికి పాటు పడుతున్నారు. ఎల్ నినో పరిస్థితుల్ని రైతులకు అర్థం చేసుకోవాలి. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్‌ని సూపర్ హిట్ చేశాం. ప్రజలంతా కూటమి ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారని మంత్రి స్వామి అన్నారు.





## మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన వైఎస్సార్‌సీపీ నాయకులు

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 9)**



తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర విద్యార్థి, విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్యరెడ్డి, చాపాటి సాయి నారాయణరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎఈ సందర్భంగా వారు వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి పూలబొకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాష్ట్రంలో ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, రాబోయే రోజుల్లో జరగబోయే వివిధ ఎన్నికల్లో యువజన, విద్యార్థి విభాగాల పాత్ర మరియు పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వారితో కూలంకషంగా చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి సూచనల మేరకు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు.



## గుంటూరు ఛానల్‌కు కీలక ముందడుగు

### భూసేకరణ ఫైలుకు ప్రభుత్వ ఆమోదం

### త్వరలో గెజిట్ నోటిఫికేషన్ ఎమ్మెల్యే ఏలూరి

**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టంబర్ 9)**



గుంటూరు చానల్ భూసేకరణ ఫైలుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. త్వరలో గెజిట్ నోటిఫికేషన్ జారీ కానుందని చెప్పారు. దీంతో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రైతుల ఆశలు సాకారం దిశగా మరో కీలక అడుగు పడిందన్నారు.గత కొన్ని రోజులుగా భూసేకరణ ఫైలు కదలికపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఏలూరి తెలిపారు. సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ ఆమోదం వచ్చేలా కృషి చేసినట్లు పేర్కొన్నారు. గెజిట్ అనంతరం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, గుంటూరు ఛానల్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు.ప్రాజెక్టు పూర్తయితే సుమారు 28 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి ప్రయోజనం కలుగుతుందని ఏలూరి చెప్పారు. ఈ ప్రాంత రైతుల దశాబ్దాల కల నెరవేరి, వేలాది ఎకరాలు సస్యశ్యామలం అవుతాయని పేర్కొన్నారు. రైతులు తనపై ఉంచిన నమ్మకమే గుంటూరు ఛానల్ కోసం నిరంతరం పనిచేసేందుకు ప్రేరణగా నిలిచిందన్నారు.గుంటూరు ఛానల్ భూసేకరణకు ఆమోదం లభించేలా సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడులకు ఏలూరి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రైతుల ఆకాంక్షను నెరవేర్చే వరకు ప్రాజెక్టు కోసం నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## నేడు రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 9)**

దుర్గి మండలం పరిధిలోని శ్యామరాజుపురం గ్రామం, రెంటచింతల మండలంలోని మంచికల్లు గ్రామాల్లో మీ భూమి మీ హక్కు పథకం ద్వారా రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను గురువారం ఉదయం రైతులకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులు మీదిగా అందజేయనున్నారని శాసన సభ్యులు వారి కార్యాలయం బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. శ్యామరాజుపురం గ్రామంలో 857, మంచికల్లు గ్రామంలో 729 మంది రైతులు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందించనున్నారని వెల్లడించింది.

## స్మార్ట్ మీటర్ల నిర్వహణ, పర్యవేక్షణ పై శిక్షణ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 9)**

ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి పుల్లారెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఈ కె వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో బుధవారం ఒంగోలులోని విద్యుత్ భవన్లో స్మార్ట్ మీటర్ల నిర్వహణ, పర్యవేక్షణ పై ఉమ్మడి ప్రకాశం జిల్లా ఇంజినీర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్మార్ట్ మీటర్ల ద్వారా విద్యుత్ వినియోగాన్ని ఖచ్చితంగా పర్యవేక్షించడంతో పాటు, విద్యుత్ నష్టాలను తగ్గించడం, వినియోగదారుల విద్యుత్ వినియోగ సమాచారాన్ని సమర్థవంతంగా విశ్లేషించడం, మీటర్ రీడింగ్‌లో పారదర్శకతను పెంపొందించడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం సాధ్యమవుతుందని శిక్షణలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, జూనియర్ ఇంజనీర్లు, ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపి వేమిరెడ్డి అందరివాడు



## ప్రజాసేవలో తరిస్తున్న మంచిమనిషి ప్రభాకర్‌రెడ్డి అలాంటి మహోన్నత వ్యక్తిపై అసత్య ఆరోపణలా

## రాజకీయ ఉనికికోసమే ఎంపీ పై బురద జల్లుతున్నారు

## వేమిరెడ్డి పై వైసిపి నేతల ఆరోపణలను ఖండించిన కందుకూరు టిడిపి నేతలు

## మరోసారి తప్పుగా మాట్లాడితే బుద్ధి చెబుతామని హెచ్చరిక

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 9)**

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పై వైసీపీ నేతలు అనిల్ కుమార్ యాదవ్, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ వీపిఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా విద్య, వైద్యం, వాటర్ ప్లాంట్‌లు, దేవాలయాల నిర్మాణం, దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాల పంపిణీ, బ్రిడ్జిల నిర్మాణం, అనాథ శరణాలయాలకు సహకారం, వసతుల ఏర్పాటు, కార్యక్రమాలకు విరాళాలు అందించటం, ఇలా ఎన్నో మంచి పనులను నిర్వహిస్తున్న గొప్ప వ్యక్తులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు అని కొనియాడారు. అలాగే జిల్లావ్యాప్తంగా ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ సమాజ సేవ చేస్తున్నారని వారు పేర్కొన్నారు. వేమిరెడ్డి క్యారెక్టర్ ఎలాంటిదో అందరికీ తెలుసని, అన్ని రాజకీయ పార్టీల వారికి సహాయం చేసే పెద్ద మనసున్న వ్యక్తిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారని తెలిపారు. అలాంటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన ప్రభాకర్‌రెడ్డి పై వైసీపీ నేతలు అనిల్ కుమార్ యాదవ్, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వేలాది మంది అభిమానుల మనసులను గాయపరిచాయన్నారు. క్వార్ట్జ్ పరిశ్రమ విషయంలో వారు ఎంపీ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, రాజకీయ ఉనికి కోసం ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. సంపాదన కోసం వేమిరెడ్డి రాజకీయాల్లోకి రాలేదని, ఆయనకు వ్యాపారాలు కొత్తేమీ కాదని నేతలు మాట్లాడారు. జగన్ మెప్పుకోసం ఎంపీ పై ఆరోపణలు చేస్తే ప్రజల్లో చులకన అయిపోతారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయటం చేతగాని అనిల్‌కు అందరివాడిగా ప్రశంసలు అందుకుంటున్న వేమిరెడ్డి ని విమర్శించే స్థాయి, అర్హత లేదని నేతలు విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో అన్ని దోచుకుని, కోట్లు సంపాదించి, బెట్టింగ్ బంగార్రాజుగా పేరు తెచ్చుకున్న అనిల్ ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని నేతలు ఘాటుగా హెచ్చరించారు. కందుకూరు నియోజకవర్గంలో ఉలవపాడు మండలం కృష్ణాపురం వద్ద ఉప్పుటేరు పై బ్రిడ్జి నిర్మాణానికి రూ.40 లక్షలు, పెద్దపట్టపుపాలెం వద్ద మరో బ్రిడ్జికి రూ.20 లక్షలు, నాలుగు వాటర్ ప్లాంట్లు, కందుకూరులో అంకమ్మ ఆలయ నిర్మాణానికి రూ.50 లక్షలు, 200 మందికి పైగా బ్యాటరీ ట్రై సైకిళ్లు, ఇంకా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన గొప్పవ్యక్తి వేమిరెడ్డి అని అన్నారు. అవినీతి దరిచేరని ప్రభాకర్‌రెడ్డి అంటే అందరూ గౌరవిస్తారని, ప్రజలు గత ఎన్నికల్లో కొట్టిన దెబ్బకు అనిల్ కుమార్ చెన్నై పారిపోయి, ఇప్పుడు వచ్చి లేనిపోని ఆరోపణలు చేస్తే ప్రజలు ఎంత మాత్రం నమ్మరని టిడిపి నేతలు అన్నారు. అనిల్, ప్రసన్నకుమార్ లాంటి వారి ఉడత బెదిరింపులకు, తాటాకు చప్పుళ్ళకు బెదిరేవారు ఎవరూ లేరని, ఇకనైనా ఎంపీ పట్ల అవాకులు, చవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదని నేతలు హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, రాచగర్ల సుబ్బారావు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మాదాల లక్ష్మీ నరసింహం, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పట్టణ మాజీ అధ్యక్షులు కంద్రా మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులు షేక్ రూబీ, మద్దసాని మహేంద్ర, అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు రాయపాటి శ్రీను, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, పార్టీ నాయకులు వడ్డేళ్ళ రవిచంద్ర, ముచ్చు వేణు, సవిడిపోయిన వెంకటకృష్ణ, పులి నాగరాజు, పసుపులేటి రమణయ్య, కొచ్చర్ల శ్రీను, చుండూరి శ్రీను, గుమ్మా శివ, మమ్ముత్ షా, చింతల సింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఏపిఎన్‌జిజిఓ నేతలు అభినందనలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 9)**

పొదిలి ఏపీ ఎన్జీ జీవో సంఘ భవనము నందు తాలూకా యూనిట్ ఏపిఎన్‌జిజిఓ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యోగుల కోసం 12వ పిఆర్‌సి నియామకానికి అంగీకరించడం, రెండు డిఎలు 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లింపు, 1-7-2024, 1-1-2025 డీఏలు విడుదల, 2022 సంవత్సరానికి సంబంధించి సరెండర్ లీవ్స్ వచ్చే సంక్రాంతికి అకౌంట్ లో వేయడానికి అంగీకారం, పోలీసులకు 1 అడిషనల్ సరెండర్ లీవ్ ఈ దసరాకి చెల్లింపు, అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ జనవరి- 2027 నుంచి ఇచ్చేందుకు నిర్ణయం, 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిని వారికి 15 శాతం మేర అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ వర్తింపు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను స్ట్రీమ్ లైన్. వచ్చే నెల నుంచే ఏ నెలకు ఆ నెల ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కు చెల్లింపునకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అంగీకారించారన్నారు. ఈ నిర్ణయాల కారణంగా ప్రతి ఏడాది రూ.2880 కోట్లు ప్రభుత్వం పై ఖర్చు పడనుందని ఎన్‌జీఓ నేతలు అన్నారు. ఈ సమావేశానికి ఏపీ ఎన్జీ జీవో పొదిలి తాలూకా యూనిట్ అధ్యక్షులు లేళ్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో కార్యదర్శి షేక్ సంధాని భాష, కోశాధికారి విజయ, ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి నరసారెడ్డి, మహిళా విభాగం నుంచి కన్వీనర్ పుణ్యవతి, రాష్ట్ర కౌన్సిలర్ సులోచన, తదితరులు పాల్గొన్నారు.

# ఆనంద నిలయంలో వృద్ధులకు రుచికరమైన భోజనం పండ్లు వితరణ



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 9)**

బద్వేల్ పట్టణంలోని స్థానిక తెలుగు గంగ కాలనీలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలో బుధవారం అనాథ వృద్ధులకు ప్రత్యేక విందు, తినుబండారాలు, పండ్లను పంపిణీ చేశారు. కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారులు తుమ్మలపంట సురేష్ బాబు, జయప్రదాదేవి దంపతుల కుమారుడు రామకృష్ణ సృజన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా మండలి జిల్లా జాయింట్ సెక్రెటరీ చింతకుంట ధనలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా సురేష్ బాబు కుటుంబం తమ ఇంట్లో ఏ శుభకార్యం ఉన్నా, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా అనాథలకు, నిరాశ్రయులకు సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఆపదలో ఉన్నవారికి, ఆసరా కోల్పోయిన ప్రతి ఒక్కరికీ సహాయ సహకారాలు అందించడంలో తుమ్మలపంట సురేష్ సేవలు నిరంతరం కొనసాగుతున్నాయని కొనియాడారు. అనంతరం వేడుకలో పాల్గొన్న పలువురు రామకృష్ణ సృజన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపెంట జయప్రదాదేవి, సాయి శరణ్, హర్షినితో పాటు ఆశ్రమ నిర్వాహకులు పెడతల రవికుమార్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎన్‌జీఓ అధ్యక్షుడు విద్యా సాగర్ ను సన్మానించిన మైదుకూరు తాలూకా ఎన్‌జిఓలు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, సెప్టెంబర్ 9)**

గత ప్రభుత్వ కాలంలో పెండింగ్‌లో ఉన్న బకాయిల చెల్లింపులతో పాటు, ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సంబంధించిన పలు పెండింగ్ అంశాల పై ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవడం అభినందనీయమని రాష్ట్ర ఎపిఎన్‌జీఓ అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ తెలిపారు. బుధవారం కడప జిల్లా పర్యటన, ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా నీటి పారుదల కార్యాలయంనుండి భారీగా ర్యాలీ గా జిల్లా పరిషత్ కార్యాలయంలోని సభా భవనంలో ఎపిఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు బలపనూరు శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసిన సదస్సులో విద్యాసాగర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల దీర్ఘకాలిక డిమాండ్లలో భాగంగా అదనపు క్వాంటమ్ పెన్షన్ పునరుద్ధరణ, అలాగే కమిటీ నియామకానికి ప్రభుత్వం అంగీకారం తెలపడం పట్ల ఆయన ఉద్యగుల హర్షధ్వానాల మధ్య హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ బకాయిలను క్రమంగా పరిష్కరించడంతో పాటు, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఉద్యోగుల్లో నమ్మకాన్ని పెంచుతున్నాయని రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను గుర్తించి పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగడం స్వాగతించదగ్గ పరిణామమని, ఇదే స్ఫూర్తితో మిగిలిన పెండింగ్ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షుడు కోరారు. ఈ కార్యక్రమంలో రాయసీమ జిల్లాల అధ్యక్షులతో పాటు కడప జిల్లాలోని అన్ని తాలూకా యూనిట్‌లు, మైదుకూరు తాలూకా ఎపిఎన్‌జీఓ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ ను, జనరల్ సెక్రటరీ డివి రమణని ఘనంగా శాలువ, పూల మాలలు, బొకేలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజ్జల చంద్రమౌళి, సెక్రటరీ మాచనూరు రాఘవయ్య, కోశాధికారి లక్కినేని బాబు, ఉపాధ్యక్షులు రాజన్న, గురు ప్రసాద్, పెంచల్‌రెడ్డి, చలపతి, సంయుక్త కార్యదర్శులు మునెయ్య, మైదుకూరు తాలూకా ఎపిఎన్‌జీఓ కార్యవర్గ సభ్యులు, పదవీ విరమణ పొందిన సబ్ ట్రెజరీ అధికారి మాచనూరు పుల్లయ్యలు పాల్గొన్నారు.

# పెంచిన ధరలను తగ్గించాలి సిపిఐ నేత అందె నాసరయ్య డిమాండ్




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టెంబర్ 9)**

హద్దు అదుపు లేకుండా రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సీనియర్ నాయకులు అందే నాసరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా నాసరయ్య మాట్లాడుతూ తాము అధికారం లోకి వస్తే ధరలను అదుపు చేస్తామని పదేపదే చెప్పిన ఎన్‌డిఏ కూటమి అధికారమనంతరం ఏ మాత్రం తగ్గించకపోగా మరోవైపు ఆకాశాన్నంటే విధంగా నిత్యవసర వస్తువుల, చమురు ధరలు గణనీయంగా పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదుపు లేకుండా పెరుగుతున్న ధరల నేపథ్యంలో పేదల తో పాటు ఇటు మధ్యతరగతి ప్రజలు సైతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. పెరుగుతున్న ధరల కారణంగా నిత్యవసర సరుకులను కొనుగోలు చేయలేక వ్యవసాయ కూలీలు, కార్మికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆయన వాపోయారు. ధరలతో ఒకవైపు తల్లడిల్లుతుండగా మరోవైపు రోజు రోజుకు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేక దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని పార్టీ నాయకులు అందే నాసరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి ఎస్ కె కాసిం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

గతంలో ఎన్నడు లేని విధంగా మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఏర్పడిందని దీనికి కారణం ప్రభుత్వ వైఫల్యమేనని ఆయన విమర్శించారు. ముఖ్యంగా కార్మిక హక్కులకు భంగం కలిగించే విధంగా 4 లేబర్ కోడ్ లను తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన చర్యని అన్నారు. మోడీ ప్రభుత్వం కేవలం బహుళ జాతి సంస్థల ప్రయోజనాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వానికి ఆధాని, అంబానీల పై ఉన్న శ్రద్ధ దేశ ప్రజలపై ఏమాత్రం లేదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్కే కాసిం విమర్శించారు. ధర్నా అనంతరం రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఐ నాయకులు ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, పార్టీ నాయకులు దొనకొండ కేశవరావు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## పెదకొత్తపల్లిలో పోతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 'నిజం గెలిచింది' స్మారక కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, సెప్టంబర్ 9)



రాష్ట్ర పార్టీ ఆదేశాలు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ సూచనల మేరకు మద్దిపాడు మండలం పెద్దకొత్తపల్లి గ్రామంలో 'నిజం గెలిచింది' స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్దిపాడు మండల టీడీపీ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పి.ఎస్.ఆర్.) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 2023 సెప్టెంబర్ 9న అప్పటి ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు కావడం, 53 రోజుల అనంతరం 2023 అక్టోబర్



31న రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి ఆయన విడుదలైన ఘటనలకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్) మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో టీడీపీ శ్రేణులు, ప్రజలు ఎదుర్కొన్న పరిస్థితులను గుర్తుచేసుకుంటూ 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సమస్యలపై పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచమే చంద్రబాబునాయుడుకు అండ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 9)

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆనాటి వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులో నిర్బంధించి, కోర్టులు, ప్రజలే కాకుండా మొత్తం ప్రపంచమే ఆయనకు అండగా నిలిచిందని, చివరికి కడిగిన ముత్యంలా అక్రమ కేసుల నుంచి బయటపడ్డారని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. తన రాజకీయ జీవితంలో చంద్రబాబు నాయుడు ఏనాడూ అవినీతి, అక్రమాలకు పాల్పడలేదన్నారు. అటువంటి నేతపై కక్షసాధింపులకు పాల్పడిన వైసీపీకి ప్రజలు రాజకీయ సమాధి కట్టారన్నారు. 2023 ఇదే రోజున సీఎం చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి విడుదలైన ఘనలను గుర్తు చేసుకుంటూ బుధవారం రాత్రి ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు పార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఏత్తున పాల్గొన్ని కొవ్వొత్తులు వెలిగించి వారికి మద్దతుగా సీఎం చంద్రబాబు నాయకత్వం వర్ధాల్లాలి, నిజమే గెలిచిందంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జనార్దన్‌రావు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా ఆనాడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారంతా ఏక కంఠంతో ఖండించారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారంతా ధర్నాలు, రాస్తారోకోలతో నిరసన తెలియజేశారన్నారు. చివరికి కోర్టులు సైతం సీఎం చంద్రబాబు ఎటువంటి అవినీతికి పాల్పడలేదని తీర్పునివ్వడంతో, జగన్ పెట్టిన తప్పుడు కేసుల నుంచి సీఎం చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకొచ్చారన్నారు. ఎప్పటికైనా నిజం, ధర్మమే గెలుస్తుందని సీఎం చంద్రబాబు అక్రమ అరెస్టు రుజువు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడపను దక్షిణ భారతదేశంలో ప్రధాన పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దుతాం

**'ఇన్వెస్ట్ కడప' సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**పెట్టుబడిదారులకు భూమి నుంచి అనుమతుల వరకు సంపూర్ణ చేయూత**

**ఒకే వేదికపై అన్ని సేవలను అందించేలా పోర్టల్ అందుబాటులోకి**










(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, సెప్టంబర్ 9)

వ్యవసాయ ఆధారిత జిల్లాగా ఉన్న కడపను పారిశ్రామిక, వాణిజ్య, ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా తీర్చిదిద్ది, రానున్న రోజుల్లో దక్షిణ భారతదేశంలోనే ప్రధాన పెట్టుబడి కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా 'ఇన్వెస్ట్ కడప'ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో నూతనంగా ఏర్పాటైన 'ఇన్వెస్ట్ కడప' కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన, పలువురు పారిశ్రామికవేత్తలు, నైపుణ్య నిపుణులు, పెట్టుబడిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పెట్టుబడి అవకాశాలు, వనరులు, సామర్థ్యాలను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు.. పెట్టుబడిదారులు తమ ఆలోచనతో కడపకు వచ్చిన రోజు నుంచి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు భూమి, వనరులు, అనుమతులు, వివిధ శాఖల సమన్వయం వంటి ప్రతి అంశంలో సంపూర్ణ చేయూత అందించడమే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమన్నారు.

**పెట్టుబడి ఆలోచన నుంచి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు చేయూత...**

ఒక పెట్టుబడిదారుడు తన ఆలోచనతో 'ఇన్వెస్ట్ కడప'కు వచ్చినప్పుడు.. జిల్లాలో పెట్టుబడులకు అనువైన ప్రాంతాలు, పారిశ్రామిక భూముల లభ్యత, వనరులు, నీటి సౌకర్యం, విద్యుత్, రహదారి అనుసంధానం తదితర వివరాలను అందిస్తామని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే విధానం నుంచి ఆమోదం పొందే వరకు మార్గదర్శకత్వం అందించడంతో పాటు, భూమి కేటాయింపు అనంతరం అవసరమైన అనుమతులన్నింటినీ పొందేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తామని చెప్పారు. పెట్టుబడిదారులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే కేంద్రం ద్వారా అన్ని సేవలను అందించడమే 'ఇన్వెస్ట్ కడప' ప్రత్యేకత అని తెలిపారు. సంక్లిష్టమైన ప్రాజెక్టులకు వివిధ శాఖల సమన్వయం అవసరమైనప్పుడు ఆ సమన్వయ బాధ్యతను కూడా ఈ కేంద్రం తీసుకుంటుందని చెప్పారు.

**బయటి రాష్ట్రాల పెట్టుబడిదారులకు ప్రత్యేక సహకారం..**

ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చే పెట్టుబడిదారులకు కడపలో అడుగుపెట్టిన మొదటి రోజు నుంచే చేయూత అందిస్తామని కలెక్టర్ తెలిపారు. వారికి అందుబాటులో ఉన్న పెట్టుబడి అవకాశాలను వివరించడం, భూములను సందర్శింపజేయడం, సాంకేతిక సందేహాలను నివృత్తి చేయడం, వనరులపై సమాచారం అందించడం, సంబంధిత శాఖలతో సమన్వయం చేయడం వంటి సేవలను అందిస్తామని చెప్పారు.

**పరిశ్రమలకే పరిమితం కాదు...**

'ఇన్వెస్ట్ కడప' కేవలం పరిశ్రమల కోసం మాత్రమే కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యుత్, సౌర, పవన విద్యుత్, ఇంధనం, విద్యుత్ ప్రసారం, ఖనిజాల శుద్ధి, గనులు, ఖనిజాలు, పర్యాటకం, వాణిజ్యం, రియల్ ఎస్టేట్ తదితర రంగాల్లో పెట్టుబడులకు కూడా సహకారం అందిస్తామని తెలిపారు. ఐదు ఎకరాలకు పైబడిన భూ అభివృద్ధి, నిర్మాణ ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు, సంబంధిత పురపాలక సంస్థలు, మండళ్లు, ఇతర విభాగాలతో సమన్వయం చేసి పెట్టుబడిదారులకు అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు.

**పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య సిబ్బంది..**

జిల్లాకు వచ్చే పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించడంపైనా దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలు, పారిశ్రామిక శిక్షణ సంస్థలు, విశ్వవిద్యాలయాలతో సమన్వయం చేసుకుని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. తద్వారా పరిశ్రమలకు నైపుణ్య సిబ్బంది లభించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.

**ఐదేళ్ల గణాంకాలు.. ఒక్క క్లిక్‌తో..**

పెట్టుబడుల నిర్ణయాల్లో గణాంకాలు అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ఆర్థిక కార్యకలాపాలు, వివిధ రంగాల అభివృద్ధి ధోరణులు, పెట్టుబడి అవకాశాలను అర్థం చేసుకునేందుకు గత ఐదేళ్లకు సంబంధించిన గణాంకాలను 'ఇన్వెస్ట్ కడప'లో అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ముఖ్యంగా మీడియా, పరిశ్రమలు, పెట్టుబడిదారులు అవసరమైన సమాచారాన్ని ఒక్క క్లిక్‌తో పొందేలా వ్యవస్థను రూపొందించామని చెప్పారు. గణాంకాలను అవసరానికి అనుగుణంగా వెలికితీసేందుకు ప్రత్యేక సహాయక సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కేంద్రం ఉదయం నుంచి రాత్రి 8-9 గంటల వరకు సేవలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

**డిజిటల్ భూ సమాచార వేదిక...**

పెట్టుబడిదారుల కోసం ప్రత్యేక 'ఇన్వెస్ట్ కడప' అంతర్జాల వేదికను అభివృద్ధి చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉన్న భూముల వివరాలను ద్విమితీయ పటాల రూపంలో పొందుపరిచామని చెప్పారు. ఏ భూఖండం ఎక్కడ ఉంది.. ఎంత భూమి అందుబాటులో ఉంది.. సమీపంలో నీటి వనరులు, విద్యుత్ అనుసంధానం, రహదారి సౌకర్యాలు ఎలా ఉన్నాయి వంటి వివరాలను ఒకే వేదికపై తెలుసుకునేలా రూపొందించామని తెలిపారు.

**స్థానిక యువత, విద్యార్థి పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం...**

స్థానిక పెట్టుబడిదారులు, విద్యార్థి పారిశ్రామికవేత్తలు, యువ ఔత్సాహికులను ప్రోత్సహించడంలోనూ 'ఇన్వెస్ట్ కడప' కీలకంగా పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. దీనికి సమాంతరంగా 'స్టార్టప్ కడప'ను కూడా త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. 'స్టార్టప్ కడప' ద్వారా యువతలోని నూతన ఆలోచనలను ప్రోత్సహించడం, ఔత్సాహికులను నిపుణులైన మార్గదర్శకులతో అనుసంధానం చేయడం, దేశ, ప్రపంచ స్థాయిలోని అవకాశాలను పరిచయం చేయడం, అవసరమైన చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. 'ఇన్వెస్ట్ కడప', 'స్టార్టప్ కడప' రెండూ సమన్వయంతో పనిచేస్తాయని చెప్పారు.

**ఆకాంక్షి జిల్లా అభివృద్ధిలోనూ జాతీయ స్థాయిలో ముందంజ..**

ఆకాంక్షి జిల్లా అభివృద్ధిలో నీతీ ఆయోగ్ నిర్దేశించిన ప్రమాణాల్లో 80.6 శాతం లక్ష్యాలను అధిగమించి జాతీయ స్థాయిలో ముందంజలో నిలవడం జిల్లాకు గొప్ప విజయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విజయం జిల్లా యంత్రాంగం ఒక్కరి కృషితో సాధ్యమైనది కాదని, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, పారిశ్రామికవేత్తలు, మీడియా తదితరుల సమష్టి భాగస్వామ్యంతో సాధ్యమైందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ అందిస్తున్న సహకారం, ప్రోత్సాహం అభినందనీయమని, జాతీయ స్థాయిలో సాధించిన ఈ పురోగతి భవిష్యత్ అభివృద్ధికి ఒక ముఖ్యమైన దిశానిర్దేశంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు.

**అభివృద్ధి దిశగా సమష్టి కృషి...**

గత మూడు నెలలుగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి 'ఇన్వెస్ట్ కడప'ను అందుబాటులోకి తీసుకొచ్చారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించడం, పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందించడం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడం ద్వారా కడప అభివృద్ధికి కొత్త దిశను చూపించడమే ఈ కేంద్రం లక్ష్యమన్నారు. పెట్టుబడిదారులకు అవసరమైన చేయూత, సమాచారాన్ని ఒకే వేదికపై అందించడం ద్వారా కడపను పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, వ్యాపారవేత్తలు, ఇన్వెస్టర్లు, ఎంటర్ప్రెన్యూర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాల్లో డీజేలకు పూర్తి నిషేధం

# మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

**మైదుకూరు DSP రాజేంద్ర ప్రసాద్ హెచ్చరిక**



**ఏవైనా ఘర్షణలు జరిగితే ఉత్సవ నిర్వాహకులదే పూర్తి బాధ్యత**

**పోలీసు కేసు నమోదు తప్పదు**



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టంబర్ 9)

వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ ఆధ్యాత్మిక భావనతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మైదుకూరు డిఎస్పీ రాజేంద్రప్రసాద్, అర్బన్ సిఐ రమణారెడ్డి సూచించారు. బుధవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ప్రత్యేక పీస్ కమిటీ (శాంతి కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు మరియు నిమజ్జనం పై అధికారులు పలు కీలక సూచనలు, కఠిన ఆదేశాలు జారీ చేశారు. వినాయక ఉత్సవాల ఏర్పాట్లలో గానీ, ఊరేగింపులో గానీ, నిమజ్జనం సమయంలో గానీ ఎలాంటి గొడవలు లేదా ఘర్షణలు జరిగితే దానికి ఉత్సవ నిర్వహణకు పేర్లు నమోదు చేసుకున్న నిర్వాహకులదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సంబంధిత నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వినాయక ఉత్సవాల్లో, ఊరేగింపుల్లో ఎలాంటి ఙజే మైక్ సెట్లకు అనుమతి లేదు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. 108, అత్యవసర వాహనాలకు దారివ్వాలి: నిమజ్జన ఊరేగింపుల్లో లేదా మండపాల వద్ద ఎంత రద్దీ ఉన్నప్పటికీ, 108 వంటి అత్యవసర అంబులెన్సులు, ఇతర వాహనాలకు ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యతనిచ్చి దారివ్వాలని స్పష్టం చేశారు. ఇరుకైన సందుల్లో విగ్రహాలను ఏర్పాటు చేయకూడదని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాలకు, మండపాల వద్దకు వచ్చే మహిళల పట్ల లేదా నిమజ్జన ఊరేగింపులో ఎవరైనా పోకిరీలు అసభ్యంగా ప్రవర్తిస్తే వారి పై చట్టపరంగా అతి కఠినమైన చర్యలు తీసుకుంటాం. ప్రతి మండలంలో మండపం వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. మహిళల రక్షణ కోసం రాత్రి వేళల్లో కూడా పోలీసు గస్తీ ఉంటుంది. ఉత్సవాల సమయంలో ఎవరైనా సరే అసాంఘిక శక్తులు, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఉత్సవాలకు సంబంధించి ఏవైనా సమస్యలు లేదా సమాచారం కోసం బద్వేలు ఆర్డీవో గారి కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిమజ్జన ఊరేగింపు సమయంలో విగ్రహాలను తీసుకెళ్లే ట్రాక్టర్లు, ఇతర వాహనాల డ్రైవర్లు మద్యం సేవించి ఉండకూడదు. డ్రైవర్లు తాగి వాహనాలు నడిపితే వారిపై, నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తాం. మైదుకూరు పట్టణంలో హిందూ, ముస్లిం సోదరులు కలిసిమెలిసి, మత సామరస్యాన్ని చాటుతూ పండుగను పవిత్రంగా జరుపుకోవాలన్నారు . విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా స్థానిక తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లతో సమన్వయం చేసుకొని మైదుకూరు ఎర్ర చెరువు వద్ద అన్ని రకాల ఏర్పాట్లు (లైటింగ్, క్రేన్లు, ఈతగాళ్లు) పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించి పండుగను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి సుబ్బరాయుడు, దొంతు సుబ్రహ్మణ్యం, దొంతు వెంకట సుబ్బయ్య, పాలబాబు, యెలిశెట్టి గురుప్రసాద్ యాకుబ్ అన్వర్ హమీద్ మరియు స్థానిక హిందూ, ముస్లిం మత పెద్దలు, ఉత్సవ నిర్వాహకులు, యువకులు విశేషంగా పాల్గొన్నారు.